నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
1
బుధవారం | 22 జనవరి 2025 | www.navatelangana.com

250 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత



నవతెలంగాణ-జోగిపేట

హైద్రాబాద్ నుంచి టేక్మాల్ మండలానికి అక్రమంగా తరలిస్తున్న 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. జోగిపేట ఎస్ఐ పాండు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం ఉదయం స్థానిక బసవేశ్వర విగ్రహం వద్ద అనుమానాస్పదంగా ఉన్న లారీని పటుకోగా అందులో 250 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించామన్నారు. సివిల్ సప్లయి, విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు పరిశీలించి పీడీఎస్ బియ్యాన్ని నారాయణఖేడ్ సివిల్ సప్లై గోదాముకు తరలించారన్నారు. లారీ డ్రైవర్ యూసూఫ్ ఖాన్ పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

40 ఎకరాలకు పైగా చెరకు తోటలు దగ్ధం

- మొగుడంపల్లి మండలం ఇప్పేపల్లి గ్రామంలో ఘటన



నవతెలంగాణ-జహీరాబాద్

ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి సుమారు 40 ఎకరాలకు పైగా చెరకు తోటలు దగ్ధమయ్యాయి. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా మొగుడంపల్లి మండలం ఇప్పేపల్లి జరిగింది. బాధిత రైతులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇప్పేపల్లి మంగళవారం ఆకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో సుమారు 40 ఎకరాలకు పైగా చెరకు పంట దగ్ధమైంది. సుమారు 10 మంది రైతులకు సంబంధించిన పంట మొత్తం పూర్తిగా కాలి బూడిదైందని బాధితులు వాపోయారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి శవం లభ్యం



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి ప్రభుత్వ దవాఖాన ఎమర్జెన్సీ వార్డ్ ముందు ఉన్న సిమెంట్ బెంచ్‌పై స్పృహ లేకుండా ఓ వ్యక్తి పడిఉండగా సంగారెడ్డికి చెందిన కల్పగురి ఆంజనేయులు గమనించి ఆసుపత్రిలోకి తీసుకెళ్లారు. అతడిని పరీక్షించిన వైద్యులు అప్పటికే అతడు మృతి చెందినట్టు నిర్ధారించారు. మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. మృతుడు పసుపు అండ్ లేత నీలి రంగు ఫుల్ టీ-షర్టు, చెక్స్ ప్యాంటు ధరించి ఉన్నాడని సంగారెడ్డి టౌన్ సీఐ ఎస్.రమేష్ తెలిపారు. వయస్సు సుమారు 45 నుండి 50 ఉంటుందని.. ఎత్తు 5.7 ఉంటాడన్నారు. తల వెంట్రుకలు, గడ్డం తెలుపు రంగులో ఉన్నాయని.. ఎడమ చేయికి హాస్పిటల్‌లో పెట్టిన/కట్టిన క్యండ్ల పట్టి ఉందన్నారు. కాగా కల్పగురి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఆచూకీ తెలిసిన వారు సంగారెడ్డి టౌన్ పోలీస్ స్టేషన్ 08455-276333, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ 8712656718ను సంప్రదించాలన్నారు.

మున్సిపల్ కార్మికుల పెండింగ్ జీతాలు చెల్లించాలి



- ఆర్డీవో కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-జహీరాబాద్

మున్సిపల్ కార్మికుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో జహీరాబాద్ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ.. నెలల తరబడి మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు చెల్లించకపోవడంతో వారి జీవనం అస్తవ్యస్తంగా మారుతున్నదన్నారు. ఈ విషయమై తాము జిల్లా కలెక్టర్, స్థానిక శాసనసభ్యులు, మున్సిపల్ అధికారులకు పలు దఫాలుగా రకరకాల నిరసనలు తెలుపుతూ వినతి పత్రాలు అందజేసినా.. వాటిని పరిష్కరించడంలో విఫలమవుతున్నారన్నారు. ఇప్పటికైనా ఆర్డీవో ప్రత్యేక శ్రద్ధ వహించి తక్షణమే జీతాలను చెల్లించి పెండింగ్‌లో ఉన్న ఈఎస్ఐపీఎఫ్ డబ్బులు అన్నింటిని జమ చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

రెండోరోజుకు ఆర్టిజెన్ కార్మికుల రిలే నిరాహార దీక్షలు



నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ ట్రాన్స్కో, జెన్కో డిస్కాంల్లో ఉన్న 20 వేల మంది ఆర్టిజన్స్‌ని విద్యార్హత బట్టి కన్వర్షన్ చేయాలనే డిమాండ్‌తో టీవీఎస్-జేఏసీ జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు సంగారెడ్డి విద్యుత్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండోరోజుకు చేరాయి. ఈ సందర్భంగా నాయకులు మల్లేశం మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థలకు గుండెకాయ లాంటి వారు ఆర్టిజన్స్ అని అన్నారు. ట్రాన్స్కో, జెన్కో డిస్కాంలో మొత్తం 50 వేల మంది ఉద్యోగులు ఉంటే అందులో 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులే ఉన్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతులకు ఉచిత విద్యుత్, గృహలక్ష్మి వంటి పథకాలు వినియోగదారులకు అందించడంలో ఆర్టిజన్ కార్మికులదే కీలకపాత్ర అన్నారు. సంస్థ కోసం ప్రాణాలు కోల్పోతున్నది కూడా ఆర్టిజన్ కార్మికులేనని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యా అర్హతలను బట్టి జేఎల్ఎం, జెపిఏ, జూనియర్ అసిస్టెంట్, సబ్ ఇంజనీర్, ఆఫీస్ సబార్డినేట్‌లతోపాటు చదువుకు తగ్గ పోస్టు ఇవ్వాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈనెల 24 వరకు ఎస్ఈ, సిఈ కార్యాలయాల ఎదుట రిలే నిరాహార దీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిపాల్ రెడ్డి, ఏసు, వెంకటేశం, శివ రాములు, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీగా పేరు మార్చాలి



నవతెలంగాణ-సదాశివపేట:

సదాశివపేట పట్టణం లోని ఎస్సీ కాలనీకి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలనీగా పేరు మార్చాలని 3వ వార్డు దళిత ప్రజలు విస్డం రైసింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఉమ, మున్సిపల్ చైర్మెన్ అపర్ణా శివరాజ్ పాటిల్‌కు మంగళవారం వినతిపత్రాలు అందజేశారు. ఈ విషయాన్ని మున్సిపల్ కౌన్సిల్‌లో కౌన్సిలర్స్ అందరి సమక్షంలో ఆమోదం తెలిపి, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కాలనీ అనే పేరును అమలు పరచాలని విస్డం రైసింగ్ ఫౌండేషన్ సభ్యులు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు యెల్లెష, అరవిందరావు, కె. శ్రీనివాస్, పి. శ్రీనివాస్, సుభాష్, ఆర్. సురేందర్, నర్సింలు, అరుణ్, ప్రేమ్ కుమార్, కె. రాజు, సత్యానందం, విష్ణు, దివాకర్ పాల్గొన్నారు.

పాల్వట్లలో ఉచిత పశు వైద్య శిబిరం



నవతెలంగాణ-వట్‌పల్లి

మండల పరిధిలోని పల్వట్లలో పశుగణన అభివృద్ధి మరియు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా డాక్టర్ దివ్య వ్యాధి నివారణ మందులను పంపిణీ చేశారు. పశువులకు గర్భకోశ చికిత్సలు.. సాధారణ చికిత్సలు నిర్వహించి లేగ దూడలకు నట్టల నివారణ మందులు వేశారు. అదేవిధంగా సంగారెడ్డి క్లస్టర్ గోపాలమిత్ర అర్జునయ్య.. పాడి రైతులకు లింగ నిర్ధారణ, ఎద సూదులు, లేగ దూడల ఎదుగుదల గురించి, ఎప్పుడు ఎటువంటి మందులను పశువులకు తాపించాలో వివరించారు. క్రమం తప్పకుండా ఆరు మాసాలకు ఒకసారి పశువులకు శస్త్ర చికిత్సలు చేయించుకోవాలన్నారు. పశు సంపదను పెంచుకొని పాల ఉత్పత్తిని గణనీయంగా పెంచుకునేందుకు కృషి చేస్తే.. పాడిపశువులతో ఎంతో లబ్ధి పొందవచ్చన్నారు. రాబోయే రోజుల్లో పాడి పశువుల పాలకు భారీగా డిమాండ్ ఉండే అవకాశం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో వినోద్ గోపాలమిత్ర, నరసమ్మ, జయరాం, గోపాలమిత్ర గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మొరాయిస్తున్న ధరణి!

నెల రోజులుగా సతాయిస్తున్న సర్వర్

- కుప్పలు తెప్పలుగా పెండింగ్ ఫైల్స్
- కార్యాలయం చుట్టూ చెప్పలరిగేలా రైతుల ప్రదక్షిణలు
- సతమతమవుతున్న అమ్మకం, కొనుగోలుదారులు



నవతెలంగాణ-ఝరాసంగం

గత నెల రోజులుగా ధరణి సర్వర్ డౌన్ అవ్వడంతో భూముల క్రయవిక్రయాలు, అమ్మకం దారుల ప్రక్రియకు సంబంధించి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయ భూములకు సంబంధించి స్లాట్ బుక్ చేసుకున్న విక్రయదారులు, అమ్మకముదారులు సర్వర్ సమస్యతో తహసీల్దార్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ చుక్కలు చూస్తున్నారు. స్లాట్ బుక్ చేసుకుని తహసీల్దార్ కార్యాలయానికి వెళ్ళాక 15 నిమిషాల్లో కావాల్సిన రిజిస్ట్రేషన్లకు రోజుల తరబడి సమయం పడుతుంది. స్లాట్ బుక్ చేసుకున్న తర్వాత ఒక తేదీలో కావాల్సిన రిజిస్ట్రేషన్లకు ఐదు నుంచి వారం రోజుల సమయం పడుతుంది. దీంతో అమ్మకం, కొనుగోలుదారులుతహసిల్దార్ కార్యాలయం ముందు పడిగాపులు కాస్తున్న పరిస్థితులు నెలకొంటున్నాయి.

క్రయవిక్రయాలకు ఇబ్బందులు..

భూ ప్రక్షాళన కోసం గత ప్రభుత్వం ధరణి పోర్టల్ తీసుకువచ్చింది. ఏవైనా సమస్యలుంటే పరిష్కారానికి ధరణిలో కొన్ని మార్పులు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆర్ఓఆర్ చట్టాన్ని తీసుకువచ్చారు. ప్రస్తుతం ఆ చట్టానికి సంబంధించి ప్రక్రియను పూర్తిస్థాయిలో అమలు కాకపోవడంతో దరఖాస్తులు స్వీకరించడం లేదని కేంద్రాల నిర్వాహకులు చెబుతున్నారు. అయితే, ధరణి దరఖాస్తులు ఒక సమయంలో స్వీకరిస్తు న్నారని, మరో సమయంలో స్వీకరించడం లేదని కేంద్రాల నిర్వా హకులు పేర్కొంటున్నారు. దాంతో రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధరణి మొండికేస్తోంది. ఓ వైపు సాంకేతిక సమస్యలు.. మరోవైపు రిజిస్ట్రేషన్లపై అస్పష్టత నెలకొంది. మండలంలో గత నెల రోజుల నుండి తహసీల్దార్ కార్యాలయంలో సర్వర్ కోసం రైతులు వేచి చూడని రోజంటూ లేదు. ధరణి పోర్టల్ ఉద్దేశం.. రైతులను మోసం చేయడమేనంటూ కొంతమంది ఆరోపణలు చేస్తోన్న సంగతి అందరికి తెలుసు. ఇది ఏలా ఉన్నా.. వాస్తవంగా మాత్రం రైతులు బ[illegible] క్రయవిక్రయాలు, పట్టాదారు పాసుపుస్తకాలకు పడిన ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు.

సతాయిస్తున్న సర్వర్లు..

ధరణి పోర్టల్ ప్రారంభం అయిన తొలిరోజు నుంచి కూడా సాంకేతిక సమస్యలతో మొరాయించింది. ధరణి పోర్టల్‌కు వచ్చే ట్రాఫిక్ (వీక్షకులు)ను అధికారులు అంచనా వేయలేకపోవడమో.. లేక నిర్లక్ష్యమో గానీ సర్వర్ సమస్యతో ఇటు అధికారులు.. అటు రైతులు సతమతం అవుతున్నారు. ఒక్కో రిజిస్ట్రేషన్‌కు రెండు, మూడు గంటల పాటు నిరీక్షించాల్సిన అవసరం ఏర్పడింది. రిజిస్ట్రేషన్ అవ్వడం సంగతేమో గానీ కనీసం ధరణి సైట్ కూడా ఓపెన్ కాలేదు. ధరణి పోర్టల్‌ను ఓపెన్ చేసేందుకు ప్రయత్నించిన వారికి సైట్ ఎగిరిపోవడమే సమాధానం తప్ప మరొకటి లేదు. చివరకు స్లాట్ బుక్ చేసుకునేందుకు సైట్ ఓపెన్ కాలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. విపరీతమైన వీక్షకులు ఉండే, ఈ కామర్స్ సైట్లకు ఏలాంటి సర్వర్ సమస్య ఉండదు. కానీ రూ.లక్షల, కోట్ల విలువైన భూములు, రైతులకు సంబంధించిన సైట్ల విషయంలో ప్రభుత్వం ఇలా వ్యవహరించడం ఏంటని రైతులు వాపోతున్నారు. ధరణి వెబ్‌సైట్‌లో రైతుల భూముల వివరాల భద్రతపైనా కొంతమంది అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

సర్వర్ సమస్య తీరేంతవరకు సైట్ క్లోజ్ చేయాలి



- శ్రీనివాస్, ఆన్లైన్ సెంటర్, ఝరాసంగం

గత నెల 15వ తేదీ నుంచి ఇప్పటివరకు ధరణి పోటల్ సర్వర్ చాలా ఉంది. సిటిజన్ పోర్టల్ లాగిన్ అయిన తర్వాత స్లాట్ బుకింగ్‌లోకి వెళ్లగానే సర్వర్ మోరాయిస్తోంది. కొన్ని సందర్భాల్లో ల్యాండ్ సెర్చ్ డీటెయిల్స్ కూడా రావడం లేదు. అంతేకాకుండా స్లాట్ బుకింగ్ సంబంధించి ఈ చాలన్ పూర్తయిన తర్వాత మళ్లీ అప్లికేషన్ మొదటికి వస్తోంది. దీంతో డబ్బులు వృధాగా అవుతున్నాయి. కస్టమర్కు ఆ డబ్బులు అడిగితే స్లాట్ బుక్ కానిదే డబ్బులు ఎలా చెల్లించాలని తిరగబడుతున్నారు. దీంతో చాలా నష్టపోతున్నాము. సర్వర్ సమస్య తీరేంతవరకు సైట్ మొత్తం ఆపివేయాలి. ఇదొక్కటే సమస్యకు పరిష్కారం.

బ్యాంకుల వద్ద సెక్యూరిటీ సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలి

- డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి



నవతెలంగాణ జహీరాబాద్

బ్యాంకుల వద్ద సెక్యూరిటీ సిబ్బందితోపాటు సీసీ కెమెరాలు, అలారం లాంటి పరికరాలను ఏర్పాటు చేసుకోవాలని డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన బ్యాంకర్ల సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. జహీరాబాద్ పట్టణం సర్కిల్ పరిధిలో గల బ్యాంక్ అధికారులు మరియు ఏటీఎంలో నగదు నింపే ఏజెన్సీ వారితో బ్యాంకుల వద్ద, ఏటీఎంల వద్ద తీసుకోవల్సిన సెక్యూరిటీ మెలుకువలు, అలారం సిస్టమ్ అలెర్టెన్స్ గూర్చి, అనుమానిత వ్యక్తుల పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలు గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐ శివలింగం, టౌన్ ఎస్ఐ కాశీనాథ్, రూరల్ ఎస్ఐ ప్రసాద్ రావు, కోహీర్ ఎస్ఐ సతీష్‌లు పాల్గొన్నారు.

రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు పై సమీక్షా సమావేశం



నవతెలంగాణ-కంది:

సంగారెడ్డి జిల్లాలోని ఓడిఎఫ్ ఫ్యాక్టరీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుపై మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా, గౌరవ అతిథులుగా కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ రాంబాబు నాయక్, హాజరయ్యారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఉద్యోగుల నుంచి ఏవైనా ఫిర్యాదుల వస్తే వాటిపై సమగ్ర విచారణ చేపట్టాలని, రిజర్వేషన్ల అమలు పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందాలను నియమించాలని, ఫ్యాక్టరీ యాజమాన్యానికి పలు సూచనలు చేశారు. ఫ్యాక్టరీ యాజమాన్యం, ఉద్యోగ సంఘాలు కలిసి సమన్వయంతో పనిచేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఫ్యాక్టరీలో ప్రస్తుతం అమలు చేస్తున్న విధానాలు, రిజర్వేషన్ పాలసీలపై వివరాలు, సమస్యల పరిష్కారానికి తీసుకున్న ప్రత్యేక చర్యలు అడిగి తెలుసుకున్నారు. ఉద్యోగులు ప్రధానంగా ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు కాకపోవడం, పదోన్నతులలో జాప్యం, ఎస్సి, ఎస్టీల కేటాయించిన హక్కులు, అవకాశాలు పూర్తి స్థాయిలో అందడం లేదని, తక్షణ చర్యలు తీసుకోవాలని, సమన్వయం లేకపో వడం వంటి సమస్యలను ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. ఉద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఓడీఎఫ్ సీజీఎం ఎస్.ఎస్. ప్రసాద్, జీఎం హెచ్.ఆర్. విజయ దత్తు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు, ఓడిఫ్ ఫ్యాక్టరీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు పాల్గొన్నారు

రూ.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

- అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి.. నిరోధకులు కావొద్దు
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ చరిత్రలోనే ఒకేరోజు రూ.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయడం హర్షణీయమని.. సీఎం రేవంత్‌రెడ్డి సహాయ సహకారాలతో బొల్లారం మున్సిపాల్టీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రజల అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పనిచేయడమే తనకు తెలుసునని.. అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలకు నష్టం చేకూర్చిన వాళ్ళం అవుతామన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డుల్లో రూ.46 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీల పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. పలు కాలనీల్లో పూర్తయిన రోడ్లను ప్రారంభించారు. అనంతరం రూ. 26.50 కోట్లతో జలమండలి ద్వారా నిర్మించిన రిజర్వాయర్ల నుంచి ఇంటింటికి మంచినీటి సరఫరా వ్యవస్థను ప్రారంభించడం తోపాటు పంప్ హౌస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బొల్లారం గ్రామపంచాయతీ నుండి మున్సిపాల్టీగా ఏర్పడిన అనంతరం పాలకమండలితో కలిసి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. దశాబ్దాల కాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించామన్నారు. రూ.26.50 కోట్లతో భారీ రిజర్వాయర్లు, పంప్ హౌస్ నిర్మించి ప్రతీ ఇంటికి రక్షిత మంచినీరు అందించడం సంతోషకరంగా ఉంద న్నారు. మున్సిపల్ పరిధిలో ఎక్కువ శాతం నిరుపేద మధ్యతరగతి ప్రజలు జీవిస్తున్నారని.. వారి ఆర్థిక అభివృద్ధికి సైతం సంపూర్ణ సహకార అందిస్తున్నామన్నారు. ప్రతీ కాలనీలో సీసీరోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజల ఆహ్లాదం కోసం పార్కులు నిర్మించామన్నారు. పార్టీలకు అతీతంగా ప్రతి వార్డు అభివృద్ధి చేయడం లక్ష్యంగా నిధులు కేటాయించామన్నారు. అభివృద్ధి పనులను అడ్డుకుంటే ప్రజలు క్షమించరన్నారు. భవిష్యత్తులోనూ బొల్లారం అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమాల్లో బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అనిల్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు హనుమంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, హెచ్ ఎం డబ్ల్యు ఎస్ జీఎం ఎం సుబ్బారాయుడు, స్థానిక కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరుకు చేరుకున్న ప్రచార జాత

- ప్రజల భవిష్యత్తు నిర్ణయించే మహాసభలు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య





నవతెలంగాణ-పటాన్‌చెరు

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని చేపట్టిన ప్రచార జాత మంగళవారం పటాన్‌చెరుకు చేరుకున్నది. ఈ సందర్భంగా పటాన్‌చెరు పట్టణంలోని బస్టాండ్ దగ్గర జరిగిన సభలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య మాట్లాడుతూ.. ప్రజల సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులన్నీ ఈ మహాసభలో లోతుగా విశ్లేషిస్తారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్ పోరాటాలు.. ప్రత్యామ్నాయ విధానాలపై చర్చ జరుగుతుందన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రత్యామ్నాయ విధానాలు జరిపే ఏకైక రాజకీయ పార్టీ సీపీఐ(ఎం) అని గుర్తు చేశారు. గతంలో బెంగాల్, కేరళ త్రిపుర రాష్ట్రాల్లో ప్రత్యమ్నాయ విధానాలను అమలుపరిచిన చరిత్ర సీపీఐ(ఎం)కు మాత్రమే ఉన్నదన్నారు. నేటి పాలకులు దేశంలోని ప్రజా సమస్యలను పట్టించుకోవట్లేదని ఆరోపించారు. దళితులు, గిరిజనులు, మహిళలు సామాజిక తరగతుల సమస్యలు కూడా పరిష్కారం కావడం లేదన్నారు. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) మహాసభల్లో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారన్నారు. మొదటి రోజు భారీ బహిరంగ సభ జరుగుతుందని ముఖ్యఅతిథిగా బృందాకరత్ హాజరవుతున్నారన్నారు. సంగారెడ్డిలో మొదటిరోజు ఐబి నుంచి వేలాది మందితో భారీ ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహులు, సిపిఎం ఏరియా నాయకులు పాండురంగారెడ్డి, సదాశివరెడ్డి, మూర్తి, రాజు, యేసు, సత్తిరాజు, చక్రధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి మచ్చలేని ఏకైక పార్టీ సీపీఐ(ఎం)

- పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య
- మహాసభల కోసం పెన్నార్ కార్మికుల విరాళాలు





నవతెలంగాణ-పటాన్‌చెరు

అవినీతి మచ్చ లేని ఏకైక పార్టీ సీపీఐ(ఎం) మాత్రమే అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య అన్నారు. పార్టీ రాష్ట్ర మహాసభల నేపథ్యంలో పెన్నార్ సీఐటీయూ కార్యకర్తలు కార్మికులిచ్చిన విరాళా లను రాజయ్యకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ.. మీరిచ్చే ప్రతీ పైసా కూడా పోరాటాలకు ఉపయోగపడుతుందన్నారు. ప్రజా ఉద్యమాలను బలోపేతం కోసమే ఉపయోగిస్తామన్నారు. దేశంలో అవినీతి లేని పార్టీ సీపీఐ(ఎం)మాత్రమేనన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కూడా అవినీతికి పాల్పడలేదన్నారు. అలాగే ఎన్నికల బాండ్లలో కూడా అవినీతి పాల్పడాని, అవినీతి మచ్చలేని ఏకైక రాజకీయ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చక్రధర్ సింగ్, సత్తిరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

పాత పంటల జాతరకు ఘన స్వాగతం



నవతెలంగాణ-జహీరాబాద్

మండలంలోని అల్గోల్ గ్రామంలో పాత పంటల జాతర నిర్వహిస్తున్న బండ్లకు గ్రామస్తులు మంగళవారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో డీడీఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి.దివ్య మాట్లాడుతూ.. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిరుధాన్యాల ప్రావీణ్యతను గ్రహించి ప్రోత్సహిస్తున్నాయన్నారు. గత 55 ఏండ్లుగా తమ సంస్థ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన చిరుధాన్యాలు తృణధాన్యాలకు సంబంధించి జాతరలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నామన్నారు. నాడు డీడీఎస్ జాతరను చూసి కొంతమంది హాస్యాస్పదంగా మాట్లాడేవారని.. అలాంటి వారందరూ ఈరోజు జాతరకు స్వాగతం పలకడంతో పాటు జాతరలో పాల్గొంటున్నారన్నారు. చిరుధాన్యాల ప్రాముఖ్యతను తెలియజేసే విధంగా తమ సంస్థ సభ్యులు చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమన్నారు. అనంతరం గ్రామంలో చిరుధాన్యాల బండ్లను ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీడీఎస్ సంఘం సభ్యులు మాణిక్యం, నర్సమ్మ రోజమ్మ, చంద్రకళ, నాగరాణి తదితరులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులను తొలగించిన బీఆర్ఎస్

నవతెలంగాణ-పటాన్‌చెరు

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 18 లక్షల రేషన్‌కార్డులను అధికారంలోకి రాగానే తొలగించిన ఘనత బీఆర్ఎస్ దే అని, 6 వేల మంది రైతులను, 53 మంది ఆర్టీసి కార్మికులను పొట్టన పెట్టుకున్నదని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కోల్కురి నరసింహ రెడ్డి ఆరోపించారు. పట్టణంలోని పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన రేషన్‌కార్డులను బీఆర్ఎస్ ప్రభుత్వం 2014లో అధికారంలోకి రాగానే కుంటి సాకులు చెప్పి సుమారు 18 లక్షల రేషన్‌కార్డులను తొలగించిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదని.. దాంతో ప్రజలు నాన అవస్థలు పడ్డారన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రం లో ఉన్న అర్హులైన వారందరికీ రేషన్‌కార్డులు ఇవ్వనున్నట్లు చెప్పారు. ప్రజల్లో విశ్వాసం కోల్పోయిన బీఆర్ఎస్ నాయకు లు పత్రికల్లో కనిపించడానికి తాపత్రయపడుతున్నారే తప్ప ప్రజలకు చేసిందేమిటో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి మతిన్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆతిక్, కాంగ్రెస్ నాయకులు సాయిలు ముదిరాజ్ శ్రీనివాస్‌రతన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-మునిపల్లి

విజ్ఞానాన్ని పెంచే గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని రాయికోడ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ సుధాకర్ రెడ్డి విద్యార్థులకుసూచించారు. రూమ్ టు రీడ్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన మునిపల్లి లోని ప్రాథమిక పాఠశాలలో ఆయన మంగళవారం నాడు గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయాలలో పుస్తక పఠనం ద్వారా విద్యార్థుల్లో జ్ఞానం పెరుగుతుందని అన్నారు. పుస్తక పఠనం ద్వారా విద్యార్థులను మొబైల్ ఫోన్లకు దూరంగా ఉంచే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భీంసింగ్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు మాధవి స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్ ఉపాధ్యాయులు చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా కలెక్టరేట్ ఆవరణలో సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, టీజీఈ జెఏసీ చైర్మెన్, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు ఎం.డి.జావీద్ అలీ, నాలుగో తరగతి ఉద్యోగుల జిల్లా అధ్యక్షులు ఎం.డి.షరీఫ్ కార్యదర్శి జె.నాగరాజ్‌తో కలిసి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టీజీవో జిల్లా అధ్యక్షులు వైద్యనాథ్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి వి.రవి, అసోసియేట్ అధ్యక్షులు కసిని శ్రీకాంత్, పి వెంకట్ రెడ్డి, కోశాధికారి జి.శ్రీనివాస్, నాలుగో తరగతి అసోసియేట్ అధ్యక్షులు పి. అశోక్, కోశాధికారి ప్రభాకర్, జిల్లా నాలుగో తరగతి ఉద్యోగులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆ సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పి.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి మంగళవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంబేద్కర్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు కొండాపురం జగన్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు బైండ్ల అశోక్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు మన్నే సాగర్, ప్రభుదాస్, నందకిషోర్, గోపాల్, మల్లేశం, సురేష్, మన్నే యాదగిరి, పురుషోత్తం, రవీందర్, ఆంజనేయులు, నగేష్, మోహన్ రాజ్, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) మహాసభలను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చౌటాకూర్

ఈనెల 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరిగే సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సిములు పిలుపునిచ్చారు. మహాసభల నేపథ్యంలో చేపట్టిన ప్రచార జాత మంగళవానం చౌటకూర్ మండల కేంద్రానికి చేరుకున్నది. ఈ సందర్భంగా పార్టీ సీఐటీయూ అందోల్ కార్యదర్శి విద్యాసాగర్‌తో కలిసి నర్సిములు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సంక్షేమాన్ని మరిచాయన్నారు. ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి ఈ మహాసభల్లో ప్రణాళికలు రూపొందిస్తారన్నారు. ఈ మహాసభల్లో కార్మికులు, ప్రజల అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి

నవతెలంగాణ-మునిపల్లి

సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల నాయకులు రమేష్ గౌడ్ పిలుపునిచ్చారు. మహాసభల సందర్భంగా హైదలాపూర్ గ్రామంలో పార్టీ జెండాను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. పేదలు, కష్టజీవులు, కార్మికుల కోసం నిరంతరం పోరాడే సీపీఐ(ఎం) నిత్యం కృషి చేస్తున్నదన్నారు. మహాసభల్లో అనేక విషయాలపై నాలుగు రోజులపాటు 1000 మంది ప్రతినిధులతో చర్చలు నిర్వహించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తారన్నారు. ఈ రాష్ట్రంలో పేదలకు ఇండ్ల స్థలాలు, కార్మిక చట్టాల రక్షణ కోసం, సామాజిక న్యాయం కోసం, ఉపాధి కల్పన కోసం, అనేక ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర సీపీఐ(ఎం) ఉందని.. అలాంటి పార్టీ మహాసభల్లో కార్మికులు కర్షకులు వృత్తిదారులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నగేష్, శివయ్య సాయిలు, తలారి బాలయ్య, బిజిలి బాలయ్య,శ్రీశైలం షబ్బీర్ పాల్గొన్నారు.

తెలంగాణ అగ్రికల్చర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ అగ్రికల్చర్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా టేబుల్ క్యాలెండర్‌ను సంగారెడ్డి జిల్లా, జిల్లా వ్యవసాయ అధికారి కే.శివ ప్రసాద్, సంగారెడ్డి జిల్లా టీఎన్జీఓ అధ్యక్షులు ఎండి. జావేద్ అలీ, టిఎన్జీఓ కార్యదర్శి రవి మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీఓ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి.వైద్యనాథ్, సెక్రటరీ సంతోష్, టీఏఎంఎస్ఏ మాజీ సెంట్రల్ ఫోరం అధ్యక్షులు ఏ.శ్రీహరి, ఉమ్మడి మెదక్ జిల్లా తాంసా అధ్యక్షులు ఎస్. శాంత కుమార్, సెక్రటరీ ఏ. మల్లేశం, అసోసియేట్ అధ్యక్షులు యు. సురేష్, కోశాధికారి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలు పారదర్శకంగా అమలు చేయాలి

నవతెలంగాణ-జోగిపేట

ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అందోల్ జోగిపేట మున్సిపల్ కమిషనర్ తిరుపతికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కొరకు వార్డుల వారీగా దరఖాస్తుల స్వీకరణ కొరకు నిర్వహిస్తున్న వార్డు సభలు ప్రజలు సమక్షంలో జరగాలని, పారదర్శకంగా నిర్వహించి అర్హులకు పథకాలు అందేలా చూడాలని కోరారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వార్డు సభల్లో ప్రజాప్రతినిధులతో పాటు ప్రతిపక్ష పార్టీల నాయకులు పాల్గొనే విధంగా చూడగలరనీ వార్డు సభల్లో స్వీకరించిన దరఖాస్తు దారులకు లబ్ధి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రామా గౌడ్, మాజి మార్కెట్ చైర్మన్ డి బి. నాగభూషణం, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం, నాగరత్నం గౌడ్, షఖిల్, గోపాల్, ఖలీల్, ఆకుల శంకర్, తుపాకుల సునీల్ కుమార్, మహేష్ యాదవ్, బిర్ల శంకర్, ఉస నాగరాజు, నాయికోటి అశోక్, దిలిఫ్ జైన్ ఎండీ.గోరె, రఫిక్, రమణ, నాగరాజు, వహీద్, పరిపూర్ణం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ మీటింగ్



నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని శివంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చౌటకూర్, పుల్కల్,అందోల్, వట్‌పల్లి మండలాల ఉపాధ్యాయులకు కాంప్లెక్స్ మీటింగ్‌ను మంగళవారం నిర్వహించారు. అలాగే పుల్కల్, చౌటకూర్ మండలాల ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అపార్, ఎల్ఐపి అదే విదంగా విద్యార్థుల ప్రగతికి సంబంధించిన అనేక విషయాలను చర్చించారు. ఈ సమావేశాలను పుల్కల్ మండల విద్యాధికారి వి.శంకర్, చౌటకూర్ మండల విద్యాధికారి బి.బాలయ్య సందర్శించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. పదో తరగతి విద్యార్థుల పట్ల ప్రతేక శ్రద్ధ, స్పెషల్ తరగతుల సమయాన్ని అదే విదంగా ఉదయం, మధ్యాహ్నం అందించే అల్పాహారం గురించి ఉపాధ్యాయులకు తగు సూచనలు అందించారు. ఈ సమావేశానికి అన్ని మండలాల ఉపాధ్యాయులు పాల్గొనడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. శివంపేట పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మల్లేశం ఆధ్వర్యంలో ఆర్.పిలు, సిఆర్పి వినయ్‌లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

సిద్ధి వినాయక ఆలయంలో విశిష్ట పూజలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని రేజింతల్ సిద్ధి వినాయక ఆలయంలో మూడో రోజు తోగుట మాధవనంద సరస్వతి స్వామి ఆధ్వర్యంలో విశిష్ట పూజలు ఘనంగా కొనసాగాయి. ఉదయం నుంచి వినాయక ఆలయంలో తేనెతో స్వామివారికి భక్తులు అభిషేక కార్యక్రమాలు చేశారు. ఆధ్యాత్మిక విశిష్ట పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ పూజలకు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి పెద్ద ఎత్తున సందర్శకులు తరలివచ్చారు. పాడి పంటలు, రైతులు, రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని అంగరంగ వైభవంగా విశేష పూజలు చేపట్టారు. నేడు(బుధవారం) స్వామి వారికి పూర్ణావతి పూజలతో ఈ కార్యక్రమాలు ముగియనున్నాయి.



అర్హులందరికీ సంక్షేమ పథకాలు

రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల పథకాలు నిరంతర ప్రక్రియ : కలెక్టర్ క్రాంతి వల్లూరు



నవతెలంగాణ-కంది

రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల్లో అక్రమాలు జరగకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం పథకాలు అందేలా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. కంది మండలం చెరియాల గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామ సభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. గ్రామాల్లో రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు, పంచాయతీ రాజ్ అధికారులతో సంయుక్త సర్వే బృందాలను ఏర్పాటు చేసి సర్వేచేశామన్నారు. సాగుకు యోగ్యమైన ప్రతీ ఎకరం భూమికి రైతు భరోసా కింద రూ.12వేలు ప్రతి ఏటా పెట్టుబడి సాయం అందిస్తున్నదన్నారు. గ్రామాల్లో సాగుకు యోగ్యం కాని వ్యవసాయ భూముల వివరాలు.. జాబితా గ్రామసభలో తెలియజేయడం జరుగుతుందన్నారు. ఉపాధి హామీలో భాగంగా 23-2024లో కనీసం 20 రోజులు పని చేసిన కూలీలను ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం ఎంపిక చేయనునట్లు కలెక్టర్ తెలిపారు. నూతన రేషన్ కార్డుల కోసం గ్రామంలో వచ్చిన దరఖాస్తులు నమోదు చేస్తున్నట్లు చెప్పారు. గ్రామసభలో దరఖాస్తు చేసుకోని వారు మున్సిపల్ కేంద్రాలు, మండల కేంద్రాల్లో ఏర్పాటుచేసిన ప్రజాపాలన సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రజాపాలన కేంద్రాలు నిరంతరం పనిచేస్తాయన్నారు. క్షేత్రస్థాయిలో జరిగిన పరిశీలన ప్రకారం జాబితాలు రూపొందించి గ్రామ సభల ద్వారా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ఆయా పథకాల కింద ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగి లబ్దిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుండి కూడా అర్జీలు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, నాయబ్ తహసీల్దార్ మల్లేశ్, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : జహీరాబాద్ పట్టణంలోని వార్డ్ నెంబర్ 1 మాణిక్‌ప్రభు వీధిలో జరిగిన ప్రజాపాలన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అర్హులందరికీ రేషన్ కార్డులు ఇచ్చేందుకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసేందుకు రైతు భరోసా కార్యక్రమాలకు దరఖాస్తులు తీసుకుంటున్నదన్నారు. రోజువారీగా వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో పొందుపరుస్తున్నట్లు చెప్పారు. వాటి ఆధారంగానే రాబోవు రోజుల్లో ఆయా పథకాలకు సంబంధించి విచారణలు జరిపి అర్హులకు కేటాయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామ్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలోని హుగ్గీ తాండాలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరెడ్డి పాల్గొన్నారు. పథకాలకు ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

జహీరాబాద్ మండలంలోని అల్గోలు గ్రామంలో జరిగిన ప్రజా పాలన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వ్యవసాయ శాఖ ఏడిఏ బిక్షపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి, దరఖాస్తు చేసుకోవాల్సిన అంశాలపైఅవగాహన కల్పించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లాంటి సంక్షేమ పథకాలకు అర్హు లు దరఖాస్తు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రవ ంలో ప్రభాకర్, మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నారాయణఖేడ్‌రూరల్ : నారాయణఖేడ్ పట్టణంలో చాందుకస్‌పల్లిలో అలాగే మండల పరిధిలోని మద్వర్ గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించిన గ్రామసభల్లో ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.. గత ప్రభుత్వం పదేండ్ల నుంచి ఏ ఒక్కరికి కూడా కొత్త రేషన్ కార్డు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. కానీ తమ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలోనే కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమాల్లో మద్వర్ గ్రామంలో ఆర్డీవో అశోక్ చక్రవర్తి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, తదితర అధికారులు, తహెర్ మండల అధ్యక్షులు, పండరిరెడ్డి మాజీ ఎంపీటీసీ, రామ గౌడ్, శివరాజ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, సంగమేశ్వర్ నారాయణ, సాయిలు, మాధవార్, చాందుకసపల్లిలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ సెట్కార్, వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్, కౌన్సిలర్లు, అధికారులు, రామకృష్ణ, వివేకానంద, రాజేష్, నర్సింలు, సద్దాం, మున్సిపల్ మేనేజర్ శివ పాల్గొన్నారు.

పటాన్‌చెరు : మండల పరిధిలోని బచ్చుగూడెం, చిన్నకంజర్ల, రామేశ్వరంబండ, పాటి గ్రామాలలో జరిగిన గ్రామసభల్లో రేషన్ కార్డు వెరిఫికేషన్‌లను డీఎల్‌పీఓ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రామేశ్వరం బండ గ్రామసభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ.. రేషన్ కార్డుల జారీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. చివరి లబ్ధిదారుడి చేరేవరకు వరకు అందజేస్తామన్నారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. ఇంతకుముందు జరిగిన సర్వేలో దరఖాస్తు ఇవ్వకపోయినా, గ్రామ సభలో ఇవ్వచ్చు అన్నారు. ఈ నెల 24వ తేదీ వరకు నిర్వహించనున్న గ్రామ సభలో దరఖాస్తులు స్వీకరిస్తారన్నారు.. ఈ కార్యక్రమ ంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి దేవుజా, మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్ రెడ్డి, తహసిల్దార్ రంగారావు. ఇన్చార్జి ఎంపీడీవో హరిశంకర్ గౌడ్. వ్యవసాయ శాఖ అధికారి దేవిసింగ్, ఆర్ఐ కాజా, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మనూర్ : నాగలిగిద్దా, మనూర్ మండలాల పరిధిలోని వల్లూర్, దోసపల్లి, అతిమ్యాల్ తదితర గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామస్తుల సమక్షంలో లబ్దిదారుల పేర్లు తెలిపారు. దరఖాస్తులు చేసుకొని వారు కూడా మళ్ళీ చేసుకో వచ్చు అని.. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇంది రమ్మ ఆత్మీయ భరోసాతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాగలిగిద్దా ఎంపీడీఓ మహేష్‌రావు, ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్‌లు, పంచాయతీ కార్యదర్శులు బాలు, వ్యవసాయ అధికారులు మహేష్, ప్రవీణ్ చారి, ప్రవీణ్ కుమార్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సదాశివపేట : మండల పరిధిలోని ఆరూరు చేపట్టిన గ్రామసభల కార్యక్రమానికి ఆర్డీవో రవీందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందుతాయన్నారు. ప్రభుత్వం చేపట్టిన సర్వే ఆధారంగా జాబితాలో ఉన్న అర్హులందరికీ 100శాతం అందుతాయని, అందులో గ్రామ ప్రజలు ఎలాంటి సందేహాలు పెట్టుకోవద్దు అన్నారు. గ్రామ సభల ద్వారా అర్హులందరికీ ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, తాజా మాజీ సర్పంచ్ మధు, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

అమీన్‌పూర్ : కిష్టారెడ్డిపేట, ఐలాపూర్, మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో మున్సిపల్ కమిషనర్ జ్యోతిరెడ్డి పాల్గొని మాట్లాడారు. గత వారం క్రితం నుండి ఆయా పథకాల కింద లబ్దిదారుల ఎంపికకు నిర్వహించిన సర్వేలో అర్హత ఉన్న వారి పేర్లను జిల్లా వ్యాప్తంగా గ్రామ,వార్డు సభల్లో చదివి వినిపిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభల్లో ఆయా జాబితాలపై ఏవైనా అభ్యం తరాలు వచ్చినట్లయితే నమోదు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద జాబితాలో పేర్లు రాని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రస్తుతం నిర్వహిస్తున్న గ్రామసభల్లో తిరిగి ఆయా పథకాలకు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. వార్డు సభల్లో దరఖాస్తులు సమర్పించలేకపోయిన వారు మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన ప్రజా పాలన మీ-సేవ కేంద్రాలలో దరఖాస్తులు అందజేయవచ్చు అన్నారు. గతంలో దరఖాస్తులు ఇచ్చి, జాబితాలో పేర్లు రాని వారు ఇప్పుడు దరఖాస్తులు ఇవ్వవచ్చని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అమీన్‌పూర్ తహసీల్దార్ రాధ, ఇన్స్పెక్టర్ శ్రీమాన్ రాజు, కౌన్సిలర్లు, మునిసిపల్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు , ప్రజలు పాల్గొన్నారు.

జోగిపేట : అందోల్ మండల పరిధిలోని ఆయా గ్రామాలతో పాటు అందోల్ జోగిపేట మున్సిపల్‌లోని పలు వార్డుల్లో గ్రామసభలు షురూ అయ్యాయి. మున్సిపల్ పరిధిలోని 1,4,10,15 వార్డులు, మండల పరిధిలోని అల్మాయిపేట, కొండారెడ్డిపల్లి, మాసానిపల్లి, కొడేకల్, బ్రాహ్మణపల్లి, చందంపేట, కిచెన్న పల్లి గ్రామాలలో అధికారులు గ్రామ సభలు ఏర్పాటు చేశారు. ఈ సభల్లో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద మంజూరైన లబ్దిదారుల జాబితాను చదివి వినిపిం చారు. కొత్తగా అర్హులైన లబ్దిదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జోగిపేట ఆర్డీవో పాండు, మండల స్పెషల్ ఆఫీసర్ గీత, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, ఎంపీడీవో రాజేష్, తహసీల్దార్ విష్ణు సాగర్, ఆయా అవార్డుల కౌన్సిలర్లు శంకర్, హరికృష్ణ గౌడ్, పట్లోళ్ల రేఖా ప్రవీణ్, లక్ష్మీ బాయి,ఎంపీఓ సోమనారాయణ తదితరులు పాల్గొన్నారు.

న్యాల్‌కల్ : మండలంలోని చాలా గ్రామాల్లో స్పెషల్ ఆఫీసర్లు, రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించినట్లు తహసీల్దార్ భూపాల్ తెలిపారు. కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు ఆత్మీయ భరోసా, రైతు భరోసా, సంక్షేమ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కోసం ఈ సభలు నిర్వస్తున్నామన్నారు. అర్హుల జాబితాను ప్రజల ముందు చదివి వినిపించారు. ఖలీల్‌పూర్‌లో ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుందని.. సర్వే చేయాలని ప్రజలు గ్రామ సభలో అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. నాలుగు రోజుల్లో సర్వే చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఈవో జానకిరామ్ రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి, డీఎల్పీఓ అమృత, ఏవో అవినాష్ వర్మ, ఆయా అధికారులు మారుతి రాథోడ్, సాబేర్ హుస్సేన్, శ్యామ్‌రావు, తిరుపతి, కృష్ణ ప్రతాప్ రెడ్డి, ఆయా గ్రామాల ప్రజలు తదితరులున్నారు.

అర్హులైన లబ్ధిదారులకు అవకాశం కల్పించాలని మల్గి తాజా మాజీ సర్పంచ్ జె.మారుతి గ్రామసభలో డిమాండ్ చేశారు. కాగా ఈ సభలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు ఆత్మీయ భరోసా, రైతు భరోసా, సంక్షేమ పథకాలు లబ్దిదారుల పేర్లను అధికారులు చదివి వినిపించారు. ఎంపిక చేసిన జాబితాలో అర్హులైన వారికి మంజూరు అయ్యేలా చూడాలని అధికారులను వారు కోరారు.

మునిపల్లి : మండలంలోని కంకోల్‌లో మండల అభివృద్ధి అధికారి హరి నందన్ రావు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ పథకాలపై చర్చించారు. అనంతరం గ్రామ ప్రజలు ఎన్నికల సమయంలో రైతులకు 15000 ఇస్తామని ఇప్పుడు 12000 ప్రకటించడం సరికాదని 15000 రైతులందరికీ ఇవ్వాలని అధికారులను అడిగారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ ఇవ్వాలని, డబుల్ బెడ్ రూమ్‌లో ఇండ్లు వచ్చిన వారికే మళ్లీ వారి పేరులే వచ్చాయన్నారు. అందుకు ఎంపీడీవో కలగచేసుకుని ఇందిరమ్మ ఇల్లు రేషన్ కార్డులు ఉపాధి హామీ కార్డు లేని వారు మళ్లీ అప్లికేషన్ పెట్టుకోవాలని ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి అర్హులందరికీ వచ్చే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సుభాష్, గ్రామ కార్యదర్శి సంతోష గ్రామ ప్రజలు ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

మునిపల్లి మండంలోని మగ్దుంపల్లి గ్రామంలో పంచాయతీ అధికారి అండాలమ్మ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సభలో మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఉపసర్పంచ్ సంగమేశ్వవర్, కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రసూల్ పటేల్,బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జంషీద్ పాల్గొని ప్రభుత్వ పథకాలపై చర్చించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు మండల అధికారులతో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు 15000 ఇస్తామని ఇప్పుడు 12000 ప్రకటించడం సరికాదని 15000 రైతులకు ఇవ్వాలని అధికారులను అడిగారు. ఉపాధి హామీ పనిలో విషయంలో కూడా ప్రభుత్వానిది సరైన వైఖరి లేదనిన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులందరికీ ఇవ్వాలని అధికారులతో అన్నారు. అందుకు ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఉపాధి హామీ కార్డు లేని వారు మళ్లీ అప్లికేషన్ పెట్టుకోవాలని ఈ విషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి అర్హులందరికీ వచ్చే విధంగా చూస్తామని అధికారులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గుమ్మడిదల : మండలంలోని గుమ్మడిదల, బొంతపల్లి, దోమడుగు, అన్నారం గ్రామాల్లో గ్రామసభ కార్యక్రమాలను నిర్వహించి.. గ్రామాల ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు ఆధ్వర్యంలో పథకాలకు ఎంపికైన పేర్లను ప్రకటించారు. కాగా అధికారులు ప్రకటించిన వారిలో.. సగానికి పైగా అనార్హుల జాబితానే ఉందని అసలైన అర్హులు పేర్లు లేవని గ్రామస్తులు ఆందోళనలు చేశారు. అధికారులను చుట్టుముట్టి తక్షణమే అసలైన అర్హులను గుర్తించి పథకాలను అందజేయాలని నిరసనలు తెలిపారు.

వట్‌పల్లి : మండలంలోని ఐదు గ్రామాల్లో ప్రత్యేక అధికారుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. కాగా ఈ గ్రామసభలు తూతూ మంత్రంగా నిర్వహించారని పలువురు ఆరోపించారు. కుప్పలు తిప్పలుగా రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోగా గ్రామానికి 5, 6 చొప్పున కార్డులు వస్తున్నాయని మండిపడుతున్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు గత ఏడాదే వేలల్లో దరఖాస్తులు చేసుకుంటే.. పదుల సంఖ్యలో మంజూరు కావడం పట్ల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమై గ్రామ సభల్లో అధికారులను ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమాల్లో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు కార్యదర్శులు పాల్గొనగా.. ఎంపీడీవో శశి ప్రభ, డిప్యూటీ తహసీల్దార్ షంబిరెడ్డి గ్రామసభలను పర్యవేక్షించారు.











ప్రారంభమైన గ్రామ సభలు..

- మాచ్నూర్‌లో అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం
- ధరఖాస్తులు తీసుకునే వారు లేరు: మాచ్నూర్‌లో వికలాంగుడి ఆవేదన





















ఝరాసంగం : మండల పరిధిలోని మాచునూర్, కప్పాడ్, నర్సాపూర్, క్రిష్టాపూర్ తదితర గ్రామాల్లో ప్రజా పాలనలో భాగంగా గ్రామ సభలు నిర్వహిచారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గ్రామ సభల్లో అధికారులు ప్రభుత్వ పథకాలపై ప్రజలకు చదివి వినిపించారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు,రైతు భరోసాకు, సంబంధించిన లిస్ట్‌లో పేర్లు లేని వారు తిరిగి ధరాఖాస్తు చేసుకోవాలని సూచించారు. కొన్ని గ్రామాల్లో అధికారులకు పలు పథకాలపై ప్రజలు ప్రశ్నించారు. మాచునూర్‌లో కొనసాగిన గ్రామ సభల్లో అధికారుల పనితీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు రాక ముందు నుంచి వినతి పత్రాలను ఇద్దామనుకుంటే పట్టించుకునే వారే లేరని పలువురు వాపోయారు. మండల పరిధిలోని కృష్ణాపూర్‌గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు ట్రేనీ కలెక్టర్ మనోజ్ హాజరయ్యారు. ఆయనతోపాటు మండల ప్రత్యేక అధికారి లలిత కుమారి, ఐనీష్, తహసిల్దార్ తిరుమల్ రావు, ఎంపీడీవో సుధాకర్,



ఏవో వెంకటేశం, ఏపీవో రాజ్ కుమార్ లో పాల్గొన్నారు. నాలుగు పథకాలకు సంబంధించిన పలు వినతి పత్రాలను ఆయన స్వీకరించారు.

చుట్టపు చూపుల ప్రత్యేక అధికారి..

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నాలుగు పథకాలపై చేపడుతున్న గ్రామ సభలపై అధికారులు అశ్రద్ధ చూపుతున్నారని విమర్శలు వెలువెత్తుతు న్నాయి. మూడ్రోజులపాటు గ్రామసభలు నిర్వహించి ప్రజల వినతులను పరిష్కరించాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసినప్పటికీ, ఝరాసంగం మండల ప్రత్యేక అధికారి మాత్రం మాచునూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామస భకు ఇలా వచ్చి అలా వెళ్లిపోయారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. దగ్గర ఉండి ప్రజల సమస్యలు తెలుసుకోవాల్సిన అధికారి ఆ విధంగా వెళ్లిపోవడం ఏమిటని ప్రశ్నించారు.



ఎవ్వరు పట్టించుకోవడం లేదు..

- లాజర్, వికలాంగుడు మాచ్నూర్

ఇందిరమ్మ ఇళ్లు కోసం గతంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నప్పటికీ లిస్ట్ లో తమ పేరు రాలేదు. ఇప్పుడైనా గ్రామసభలో తమ దరఖాస్తును అందజేద్దామనుకుంటే వికలాంగుడునైన తనను ఎవరు పట్టించుకోవడం లేదు. ఉండేందుకు ఇల్లు లేకపోవడంతో తమ కుటుంబం చాలా ఇబ్బందులు గురవుతున్నామని ఆయన బాధను వెళ్ళబుచ్చాడు.

నవతెలంగాణ
మెదక్
3
బుధవారం | 22 జనవరి 2025 | www.navatelangana.com

గ్రామసభ ఫ్లెక్సీ చింపివేతపై కేసు నమోదు

నవతెలంగాణ-శివ్వంపేట



ప్రజాపాలన గ్రామసభ ఫ్లెక్సీని చింపివేసి, గ్రామపంచాయతీ కార్యదర్శి విధులకు ఆటంకం కలిగించిన ఘటనలో పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మధుకర్ రెడ్డి తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పిల్లుట్ల గ్రామంలో మంగళవారం ఉదయం చావిడి వద్ద గ్రామసభ నిర్వహించిన అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి సుమిత్ర బాయి ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తుండగా ఇదే గ్రామానికి చెందిన చింత స్వామి, బొంది శ్రీనివాస్ గౌడ్, పిల్లి కుమార్, కామారం కిషోర్ రెడ్డి, గుల్లయ్యగారి సుదర్శన్, పెద్దపులి రవి, బుర్ర పోచగౌడ్ ఆమె విధులకు ఆటంకపరుస్తూ, గ్రామసభ ఫ్లెక్సీని చింపివేసినారని పంచాయతీ కార్యదర్శి సుమిత్ర బాయి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజా పాలన గ్రామ సభలు

నవతెలంగాణ-నిజాంపేట



రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించడానికి నిజాంపేట మండలం లోని బచ్చురాజ్ పల్లి, నందగోకుల్, జెడ్ చెరువు తండా, రాంపూర్, రాజక్ పల్లి గ్రామాల్లో ప్రజాపాలన గ్రామ సభలను ఆయా గ్రామాల స్పెషల్ ఆఫీసర్ల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వినయ్ కుమార్, ఎంపీడీఓ రాజిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి సోమా లింగారెడ్డి, నందగోకుల్ గ్రామ ప్రత్యేక అధికారి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు భాగ్యలక్ష్మి, నరసింహ రెడ్డి, అరిఫ్ హుస్సేన్, ఎఈఓ శ్రీలత, ఏపీఓ శ్రీనివాస్, ఐకేపీ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు సీఎంఆర్ఎఫ్‌తో కొంత ఆసరా

- ఎమ్మెల్యే సునీతారెడ్డి

నవతెలంగాణ-శివ్వంపేట



మండలంలోని లచ్చిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన సత్యనారాయణ కు ప్రభుత్వం నుంచి మంజూరు సీఎంఆర్ఎఫ్ చెక్కును బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న పేదింటి కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అందించే సీఎం రిలీఫ్ పండ్ చెక్కులు ఆర్థికంగా కొంత ఊరటనిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లచ్చిరెడ్డిగూడెం కుమార్, కుంట లక్ష్మణ్, నర్సింహా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

గ్రామసభల పేరుతో ప్రభుత్వం కాలయాపన

- మెదక్ పట్టణ కన్వీనర్ మామిళ్ల ఆంజనేయులు

నవతెలంగాణ-మెదక్



ఏడాది గడిచిన ప్రజలకొరిగింది ఏమి లేదని మెదక్ పట్టణ కన్వీనర్ మామిళ్ళ ఆంజనేయులు అన్నారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది కాలం అయిన ఇప్పటివరకు ఎవరికీ ఒక కొత్త రేషన్ కార్డు ఇవ్వకుండా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వకుండా నిరుపేదలకు ఖాళీ స్థలంతో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వకుండా రైతుబంధును కరీబ్ రబీ పంటలను ఎగ్గొట్టి, కొత్త పింఛన్లు మంజూరు చేయకపోగా పాత పెన్షన్‌కు దిక్కు లేదని ఘాటుగా విమర్శించారు. సర్వేలు పక్కనపెట్టి తక్షణమే కొత్త రేషన్ కార్డులు, రైతులకు రూ.15వేల రైతుబంధు, పేదల ఇండ్ల నిర్మాణం కోసం రూ.5లక్షలు తక్షణమే మంజూరు చేయాలని బీఆర్ఎస్ మెదక్ పట్టణ కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు.

మద్యం తాగి వాహనం నడిపితే కఠిన చర్యలు

- ఎస్సై సత్యనారాయణ

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హవేలీ ఘనపూర్ ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని గాజిరెడ్డి పల్లి, ముత్తాయిపల్లి మెదక్ బోధన్ ప్రధాన రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ వాహనదారులు డ్రైవింగ్ లైసెన్స్ హెల్మెట్ తప్పనిసరి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సమీఉద్దీన్, పోలీస్ సిబ్బంది మాణిక్యం, నయీమ్, గౌస్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభల్లో పకడ్బందీగా పథకాల లబ్ధిదారుల ఎంపిక

- తహసీల్దార్ కృష్ణ



నవతెలంగాణ-వెల్దుర్తి

రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల పథకాలను గత వారం రోజుల నుంచి ఇంటింటా వాడవాడలో సేకరించిన లబ్ధిదారుల ఎంపికను మంగళవారం మండల పరిధి శెట్టిపల్లి కలాం మన్నె వారి జలాల్పూర్ రామాయపల్లి మాసాయిపేట మండల పరిధిలో బొమ్మారం నాగసానిపల్లి గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక నిర్వహించామని తహసీల్దార్ కృష్ణ మాసాయిపేట, తహసీల్దార్ జ్ఞాన జ్యోతి అన్నారు. ప్రభుత్వం ద్వారా అందించే పథకాలను లబ్ధిదారులకు అందించే విధంగా గ్రామసభలో ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసి వారి అభిప్రాయాలను సేకరించడం జరిగిందన్నారు. ఇప్పటికే ఎంపిక చేసిన లబ్ధిదారుల వివరాలను పరిశీలించి ధృవీకరించిన తర్వాత తుది జాబితా పై అధికారుల ఆదేశా ప్రకారం జాబితాలను తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది మండల ప్రజా పరిషత్ సిబ్బంది, ఎంపీడీవో ఉమాదేవి ప్రజలు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకి ఆర్థిక సాయం

నవతెలంగాణ-రామాయంపేట



రామయంపేట ప్రీమియర్ లీగ్‌లో ఆడిన స్టార్ బౌలర్ పేర్కర్ రాజేష్ సోదరుడైన వినయ్ అనారోగ్యంతో సోమవారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బాలు జొన్నల మంగళవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. తన వంతుగా వారికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్పీఎల్ నిర్వహకులు ఉమా మహేష్, బసన్నపల్లి మల్లేశం, వెన్నెల కిరణ్ తో పాటు ప్రసాద్, పేటీఎం వెంకట్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



అనారోగ్యంతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామానికి చెందిన గుల్లకుంట మంజుల(40) సోమవారం రాత్రి గాంధీ ఆసుపత్రిలో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకొన్న గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు కుటుంబన్నికి రూ.5 వేలు, మంగళవారం అందజేశారు. మాదిగ సంఘం రూ.12వేలు మాదిగ యూత్ సంఘం రూ.3600లు ఆర్థిక సాయం అందజేశారు. మృతురాలికి ఇద్దరు కుమారులు ఉన్నారు. దాతలు ఎవరైనా నా కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

11వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

నవతెలంగాణ-నిజాంపేట



నేటికీ గ్రామాలకు సరైన రోడ్ల సౌకర్యాలు కల్పించ లేకపోతున్నారని ప్రజాస్వామ్య దేశంలో పాలకుల నిర్లక్ష్యానికి నిదర్శనం నస్కల్ గ్రామానికి చెందిన వారు తెలిపారు. రోడ్డు వేయాలని గత 11 రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ అధికారులు కానీ, పాలకులుగానే పట్టించుకోవడంలేదని, గ్రామస్తులు తెలిపారు. అధికారులు పాలకులు స్పందించే వరకు రిలే నిరాహార దీక్షలు కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్టు లింగం, బక్కన్న గారి నరేష్ గౌడ్, పాతూరు అజయ్, కొమ్మాట రాజు నగరం, దుబాసి సంజీవ్, దంతరమైన దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎండీఎఫ్ కాలమాని అవిష్కరణ

నవతెలంగాణ-బెజ్జంకి



మున్నూరు కాపు డెవలప్ మెంట్ కాలమనిని మంగళవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణతో కలిసి మండల కేంద్రంలోని పీఏసీఎస్ అవరణ వద్ద అవిష్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు సాన వేణు, గాజె స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీ బస్‌తో ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వం

- అన్ని రూట్లలో సరిపడ బస్సులు నడపాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ



నవతెలంగాణ-మెదక్

ఫ్రీ బస్ పేరుతో ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కె.నర్సమ్మ అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని కేవల్ కిషన్ భవనంలో ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలలో మహిళలకు మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్సు సౌకర్యం కల్పించారు. రాష్ట్రంలో ఏ మహిళలు ప్రభుత్వాన్ని ఫ్రీ బస్ అడగలేదన్నారు. ఏడాది పూర్తి అయింది. కాని ఫ్రీ బస్ పథకం పేరుకే ఉంది. ఈ పథకం అమలు చేసాక బస్సులు అన్ని రూట్లలో తగ్గించింది. ఇంతకు ముందు టైమ్ ప్రకారం నడిచే బస్సులు ఇప్పుడు గత 4,5 నెలలుగా బుసుల సంఖ్య తగ్గించింది అని తెలిపారు. ఓకె బస్సులో 3 బస్‌ల మంది ప్రయాణికులను ఎక్కిస్తున్నార న్నారు. బస్సులో విద్యార్థులు, ఉద్యోగులు, గర్భిణీ, బలి అవుతున్నారన్నారు. వృద్ధులు ప్రయాణం చేయాలంటే ప్రాణాంతకంగా, భయంగా ప్రజలు భావిస్తున్నారన్నారు. విద్యార్థులు, ప్రయాణికులు కొంత మంది చనిపోయిన పరిస్థితి జిల్లాలో జరుగుతుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. నెలలు నిండిన గర్భిణీ అయిన ఎవరు స్పందించ డం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలను ఇంకో రకమైన మోసం చేస్తుందన్నారు. పండగల సందర్భంగా, ఈవెంట్ల సందర్భంగా స్పెషల్ బస్‌ల పేరుతో ప్రజలను, ప్రయాణి కులను నిలువు దోపిడీ చేస్తుందన్నారు. బస్సుల సంఖ్య ఎందుకు తగ్గించిందని ఆమె ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రభుత్వం అవసరమైనన్ని బస్సులను అన్ని రూట్లలో నడిపించాలన్నారు. ప్రభుత్వం ఇదే పద్ధతి గనక అమలు చేస్తే ప్రజలే ప్రభుత్వానికి బుద్ధి చెప్తారన్నారు.

ఆశాలకు ఫిక్సుడ్ వేతనం రూ.18వేలను అమలు చేయాలి

- కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-మెదక్

ఆశాలకు ప్రభుత్వం ఫిక్స్ వేతనం రూ.18వేలు నిర్ణయించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని సిఐటీయూ జిల్లా కార్యదర్శి బి.బసవరాజు డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించి జిల్లా అదనపు కలెక్టర్ కార్యాలయపు ఏవోయూనస్‌కు ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ మెదక్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశాలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్య డిమాండ్లు..ఆశాలకు నెలకు రూ.18వేలు ఫిక్సిడ్ వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశాలకు ఎస్ఎన్ పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఆశాలకు రూ.50 లక్షల ఇన్సూరెన్స్, రూ.50 వేలు మట్టిఖర్చులు, టార్గెట్లు రద్దు చేస్తూ గతంలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ప్రతి ఆదివారం, పండగలు సెలవులుగా ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలి. వేతనంతో కూడిన 20 రోజులు క్యాజువల్ సెలవులు, 6 నెలల మెడికల్ సెలవులు కల్పించాలని కోరారు.ప్రసూతి సెలవులకు వెంటనే ఆదేశాలు జారీ చేయాలి ఆశాలు చేస్తున్న పారితోషికంలో 50శాతం పెన్షన్ చెల్లించాలని కోరారు. 2021 జూలై నుండి డిసెంబర్ వరకు పీఆర్ ఎరియర్స్, లెప్రసీ సర్వే పల్స్ పోలియో పెండింగ్ బకాయిల డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. ఆసుపత్రుల్లో రెస్ట్రూమ్ ఏర్పాటు చేసి, ఇతరులకు ప్రవేశం ఉండకుండా రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఆశా వర్కర్లపై అధిక పనిభారం తగ్గించి, పారితోషికం లేని పనులను నిలిపివేయాలి. పూనమ్ క్లాత్‌తో ఉన్న క్వాలిటీ యూనిఫా మ్‌లు అందించాలన్నారు. ఆశా వర్కర్లు ఇప్పటికే అనేక సమ్మెలు, ఆందోళనల ద్వారా తమ హక్కుల కోసం పోరాడుతున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి డిమాం డ్లను పరిష్కరించాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మెదక్ పట్టణ నాయకులు సంతోష్, ఆశ నాయకులు శ్యామల, లక్ష్మి, సుజాత, నాగమణి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయి

- నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి



నవతెలంగాణ-శివ్వంపేట

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు తప్పకుండ అందించబడతాయని నర్సాపూర్ ఆర్డీఓ మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన గ్రామసభలు మంగళవారం రూప్ల తండా, గూడూరు, లింగోజీగూడ, పిల్లుట్ల, మగ్దుంపూర్, మల్లుపల్లి తండా, చెన్నాపూర్, రెడ్యాతండా, గంగాయిపల్లి గ్రామాల్లో అధికారులు గ్రామసభలను నిర్వహించి, లబ్ధిదారుల వివరాలను అందులో చదివి వినిపించారు. పిల్లుట్లలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు ప్రకారమే 4 సంక్షేమ ఫలాలు నిజమైన లబ్ధిదారులకు అందించబడతాయన్నారు. పూర్తిగా నిలువ నీడలేని నిరుపేదలకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని తెలిపారు. ఏఏ భూమి ఉన్నోళ్లకు ఆత్మీయ భరో సా ఇవ్వడమా..? ఏఏగ్రామంలో నిజంగానే గుంట భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందివ్వాలని, కానీ భూములు ఉన్నోళ్లకే భరోసా అందిస్తామని లిస్ట్ తయారు చేయడమెంటని పిల్లుట్ల గ్రామంలో ఆర్డీఓ మహిపాల్ రెడ్డి ఎదుట గ్రామస్తులు అధికారులను నిలదీశారు. ఇండ్ల వద్దకు వెళ్లి ఈజీఎస్ అధికారులు లబ్ధిదారులు లిస్ట్ తయారుచేశారని మండిపడగా, ఏవైనా అభ్యంతరాలు ఉంటే గ్రామసభలో తీర్మానం చేయాలని ఆర్డీఓ సూచించడంతో గ్రామస్తులు శాంతించారు. ఈ కార్యక్రమంలో ఉపతహసీల్దార్ షఫీయొద్దిన్, అధికారులు పాల్గొన్నారు.

అతివేగం ప్రాణాలు తీస్తోంది..!

- లైసెన్సులు రద్దు చేస్తాం.....!
- మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్



కొద్ది పాటి నిర్లక్ష్యం, అతివేగం ఫలితాలకు ప్రజలు ప్రాణాలను ఫణంగా పెడుతున్నారని కుటుంబా లు రోడ్డు పాలవుతాయనే విషయాన్ని జిల్లాలోని ప్రతి ఒక్క వాహనదారుడు గ్రహించాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ కార్యాలయంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన స్థలంలో ప్రమాదాల నివారణ కోసం పోలీసులు చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. ఇందులో బాగంగా ఎన్ హెచ్ -44, ఎన్.హెచ్ -161, ఎన్ హెచ్ -765డి పై అధిక వేగంతో వచ్చే వాహనాలను గుర్తించి, వాటి వేగాన్ని రికార్డు చేసి భారీ జరిమానా విధించబడుతుందన్నారు. మద్యం సేవించి నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదు అన్నారు. అతివేగంగా అజాగ్రత్తగా సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదు. వాహనాలు నడిపిన ప్పుడు అందరూ సీట్ బెల్ట్ ధరించి ఉండాలి. మోటార్ సైకిల్ వాహన దారులు తప్పకుండా హెల్మెట్ దరించాలి తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై గారి పర్యవేక్షణలో వాహనాల తనిఖీ చేయబడుతుంది. పోలీసు వారి తనిఖీల్లో వాహనం ధ్రువపత్రాలు కలిగి ఉండాలి. లేని పక్షంలో వానాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ కోసం ఎంతో కృషి చేస్తున్నామని తప్పకుండా ప్రజలంతా పోలీసులకు సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి రోడ్డు భద్రతలో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

అత్యాశనే వారి ఆయుధాలు

సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్రబోస్

మనుషుల్లో ఉన్నటువంటి అత్యాశనే సైబర్ క్రైమ్ నేరగాళ్లకు అవకాశం అవుతుందని, సైబర్ క్రైమ్ డీఎస్పీ సుభాష్ చంద్రబోస్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు ప్రతిరోజు నూతన పద్ధతులను పాటిస్తున్నారని తెలిపారు. ఫోన్‌లా ద్వారా ప్రజలను మోసం చేస్తూ డబ్బులను దండుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఏలాంటి అత్యాశలకు పోకుండా తెలియన ఫోన్ నెంబర్లను లిఫ్ట్ చేయకూడదని విజ్ఞప్తి చేశారు. మల్టీ లెవలింగ్ మోసాల గురించి పిరమిడ్ ఇలా మోసాలపై ఆయన వివరించారు. కొందరు ఉచితంగా ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని కొత్త కొత్త ఆఫర్లు వచ్చాయని చెప్పి ప్రజలను ఫోన్ల ద్వారా మోసం చేస్తున్నారని తెలిపారు. ఏలాంటి సంబంధం లేని వ్యక్తులు ఉచితంగా డబ్బులు ఎలా ఇస్తారన్నారు. ప్రజలు కష్టాన్ని దోచుకుంటున్న వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని మోసపోకుండా ఉండాలని కోరారు. మోసపోయిన ప్రజలు 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

గ్రామ సభలు నిర్వహించిన అధికారులు

- ఎంపీడీఓ



నవతెలంగాణ-నార్సింగి

రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులుకు అర్హుల జాబితాలను గ్రామాల వారీగా గ్రామ సభలు నిర్వహించి గ్రామ ప్రత్యేక అధికారులు, గ్రామస్తులకు వెల్లడిస్తున్నారు. మంగళవారం గ్రామ సభలను ఇందిరమ్మ కమిటీల సమక్షంలో నిర్వహిస్తున్నామని, గ్రామ సభ వివరాలను స్థానిక ఎంపీడీఓ ఆనంద్ మీడియాకు వెల్లడించారు. మండల పరిధిలోని భీం రావు పల్లిలో వివరాలను తెలుపుతూ ఇరిగేషన్ ఏ.ఈ స్వప్న, ఆర్.ఐ శ్రీధర్, ఏపీఓ రాజేశ్వర్, కార్యదర్శి జగదీశ్‌ల సమక్షంలో అర్హుల జాబితాను ప్రకటించారన్నారు. రైతు భరోసా కోసం 1328, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 47, కొత్త రేషన్ కార్డులు 32, ఇందిరమ్మ ఇండ్ల కొరకు 57 జాబితాను ప్రకటించామని వివరించారు. పెద్ద తాండాలో తహసీల్దార్ షేక్ కరీం, మండల వ్యవసాయ అధికారి యాదగిరి, వ్యవసాయ విస్తరణ అధికారిని విజ్ఞంభణ, ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్‌ల సమక్షంలో రైతు భరోసా 164, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా 61, కొత్త రేషన్ కార్డులు 23, ఇందిరమ్మ ఇండ్ల కోసం 84 ల జాబితాను వెల్లడించామని అన్నారు. శంఖాపూర్ లో ఎంపీఓ సయీద్, ఎంపిడిఓ ఆనంద్, మండల ప్రత్యేక అధికారి నాగరాజు, నాయబ్ తహసీల్దార్ అనుషా రెడ్డి, ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ లో సమక్షంలో రైతు భరోసా 290, ఆత్మీయ భరోసా 19, కొత్త రేషన్ కార్డులు 42, ఇండ్లు 61 మంది జాబితాను గ్రామ ప్రజలకు తెలియ జేశామని తెలిపారు. గ్రామ సభలు నిర్వహించామన్నారు. మంగళవారం జరిపిన గ్రామ సభలలో కొత్తగా ఆత్మీయ భరోసా కోసం 2, రేషన్ కార్డుల కోసం 31, ఇండ్ల కోసం 20 దరఖాస్తులు వచ్చాయని, రైతు భరోసా కోసం ఎవరూ దరఖాస్తు చేసుకోలేదని తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అని, పేర్లు రాని వారు అధైర్య పడవద్దని, మళ్ళీ దరఖాస్తులు చేసుకోవచ్చని పేర్కొన్నారు.

గ్రామసభల ద్వారా నిజమైన అర్హులను గుర్తించాలి

- ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందించాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



నవతెలంగాణ-మెదక్

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడానికే గ్రామ సభలు ప్రభుత్వం నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాహుల్ రాజు తెలిపారు. సంక్షేమ పథకాలు నిరంతర ప్రక్రియల్లో ప్రజలు ఎలాంటి అపోహలు, ఆందోళనకు గురి కావద్దు అని ఆయన ప్రజలకు తెలిపారు. జిల్లాలో ముమ్మరంగా మున్సిపాలిటీలో వార్డు సభలు, గ్రామసభలు నిర్వహణ జరుగుతుందన్నారు. మంగళవారం క్షేత్రస్థాయి గ్రామ సభలు పరిశీలనలో భాగంగా మెదక్ పట్టణంలో మున్సిపాలిటీ వార్డు సభలు, హవేలీ ఘన్పూర్ మండలం ఔరంగాబాద్ తాండ ప్రజాపాలన గ్రామసభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 162 గ్రామ పంచాయతీలు, ప్రజా పాలన గ్రామసభ, 21 వార్డులలో వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు లబ్ధిదారుల ఎంపికకు క్షేత్రస్థాయి విచారణ తదుపరి లబ్ధిదారుల ఎంపికకు 21వ తేదీ నుంచి 24వ తేది వరకు గ్రామ పంచాయతి, మున్సిపల్ వార్డులల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభలలో పథకాలకు గుర్తించిన లబ్ధిదారుల జాబితా గ్రామస్థులు సమక్షంలో చదివిన తదుపరి ప్రజల అభ్యంతరాలను తీసుకోనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని, ఇంకనూ ఎవరైనా ఉంటే దరకాస్తు చేయాలని సూచించారు. రైతు భరోసాకు ఎకరానికి రూ.12 వేల అందిస్తుందని తెలిపారు. సాగు భూమి లేని వ్యవసాయ కూలి కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు రూ.వేయి మంజూరు చేయుటకు తయారు చేసిన జాబితా గ్రామసభల్లో పెట్టడం జరిగిందని అర్హులైన వారి పేర్లు లేకపోతే దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని, పేరు రాని అర్హులు ఉంటే దరఖాస్తు ఇవ్వాలని, అందుబాటులో లేనివారు ఎంపిడిఓ కార్యాలయాల్లోని ప్రజాపాలన సహాయక కేంద్రాల్లో కూడా దరఖాస్తు చేయొచ్చునని స్పష్టం చేశారు. ఈ పథకాలు నిరంతర ప్రక్రియ అని అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలను స్వయంగా జాబితాపై అభ్యంతరాలు న్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామసభ ప్రారంభానికి ముందు ప్రభుత్వ సందేశాన్ని ఎంపిడిఓ చదివి వినిపించారు. ఈ గ్రామసభలో మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ చిన్నారులకు యూనిఫార్మ్స్ పంపిణీ

- చిన్నారులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి
- సూపర్వైజర్ వరలక్ష్మి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రం 1బీ కు వచ్చే చిన్నారులకు ఐసీడీఎస్ రామయంపేట్ ప్రాజెక్టు ద్వారా అందించే యూనిఫాంసును మంగళవారం సూపర్వైజర్ వరలక్ష్మి అంగన్వాడీ టీచర్ నాగరాణితో కలిసి చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులతో పాటు అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు ప్రభుత్వం యూనిఫార్మ్ జారి చేయడం జరిగిందన్నారు. ప్రియదర్శిని పుస్తకం లో ఉన్న 9 అంశాలను 43 వారాల్లో ప్రణాళిక రూపొందించరని తెలియజేశారు. దానికి అనుగుణంగా పూర్వ ప్రాథమిక విద్య కరదీపిక చదివి చిన్నారులకు వినిపించారు. ప్రణాళిక బద్ధంగా చిన్నారులకు ఆటపాటలు ద్వారా అక్షర జ్ఞానాన్ని కల్పించాలని సూచించారు. చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల తల్లిదండ్రు లు పాల్గొన్నారు.

ప్రజాపాలన బ్యానర్‌పై ఫోటోల రగడ

- గ్రామసభ బ్యానర్ చింపివేసిన బీఆర్ఎస్, బీజేపీ నాయకులు



నవతెలంగాణ-శివ్వంపేట

గ్రామాల్లో ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామసభల్లో ప్రోటోకాల్ ప్రకారం స్థానిక ఎమ్మెల్యే సునీతారెడ్డి, ఎంపీ రఘునందన్ రావు ఫోటోలు లేకపోవడంతో మండలంలోని పిల్లుట్ల గ్రామంలో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామచావిడి వద్ద నిర్వహించిన గ్రామసభ వద్ద ఏర్పాటు చేసిన ఫోటో బ్యానర్ పై ఎమ్మెల్యే ఎంపీ ఫోటో లేకపోవడన్ని నిరసిస్తూ నాయకులు బ్యానర్‌ను చింపివేశారు. ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, దొంగల రాజ్యం, దోపిడీ రాజ్యం అంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండల నాయకులు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. ప్రజల కొరకు, ప్రజాధానంతో అధికారికంగా నిర్వహిస్తున్న గ్రామసభలలో ప్రజల చేత చట్టసభలకు ఎన్నికైన ఎమ్మెల్యే ఎంపీ ఫోటో పెట్టకపోవడమేంటని అధికారులను నిలదీశారు. బ్యానర్ పై కేవలం కాంగ్రెస్ పార్టీ నుంచి గెలిచిన నేతల ఫోటోలే పెడితే గ్రామస్తులందరితో గ్రామసభ నిర్వహించొద్దని, కాంగ్రెస్ పార్టీ నాయకులతోనే గ్రామసభలను నిర్వహించుకోవాలని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంలో అధికారులపై జిల్లా కలెక్టర్, రాష్ట్ర స్థాయిలో కూడ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయనున్నట్లు నాయకులు తెలిపారు.

విగ్రహాన్ని కూలదోసిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి



నవతెలంగాణ-నిజాంపేట

చదువుల తల్లి సరస్వతి విగ్రహాన్ని కూలదోసిన దుండగులను వెంటనే శిక్షించాలని ఏబీవీపీ నాయకులు నార్లాపూర్ హైస్కూల్ ముందర రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామ హై స్కూల్ ఆవరణలోని చదువుల తల్లి సరస్వతి విగ్రహాన్ని కూల తోసిన దుండగులను వెంటనే శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కూలుకు ప్రహరి గోడ నిర్మించారు కానీ గేటు ఎక్కించలేకపోయారని స్కూలుకు ఎలాంటి రక్షణ లేకపోవడం వల్లనే రాత్రిపూట దుండగులు మందు తాగి విగ్రహాన్ని కూలదోసి ఉంటారన్నారు. నిజాంపేట ఏఎస్ఐ జైపాల్ రెడ్డి నిందితులు ఎంత వారైనా పట్టుకొని రిమాండ్ చేస్తామని ఎవరిని విడిచిపెట్టే ప్రసక్తి లేదన్నారు. విద్యార్థులకు గ్రామస్తులకు అందరికీ సర్ది చెప్పి ధర్నాను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు బండారి ప్రశాంత్, తాజా మాజీ ఉపసర్పంచి సంజీవ్, నీలం తిరుపతి, కృష్ణారెడ్డి, సుదర్శన్, మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు జగన్, గ్రామ అధ్యక్షులు గాలం స్వామి, సాకలి శ్రీశైలం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో లోకమాత అహిల్య బాయి హెూల్కర్ త్రి శతాబ్ది జయంతి ఉత్సవాల సందర్భంగా జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి ఆకుల రమేష్ క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాలెండర్ ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక జిల్లా ఇంచార్జ్ బైరం నర్సింలు, బీజేపీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, విశ్వ హింద్ పరిషత్ విభాగ్ సంఘటన కార్యదర్శి పుట్టి మల్లేష్, నవీన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బగలాముఖీ శక్తిపీఠంలో మహాపూజలు

నవతెలంగాణ-శివ్వంపేట

శివ్వంపేట శ్రీబగలాముఖీ శక్తిపీఠంలో అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు మహా పూజలు నిర్వహించారు. అమ్మవారి ఉపాసకులు, బ్రహ్మర్షి శాస్త్రుల వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో శక్తిపీఠం ప్రధాన అర్చకులు కమలేష్ పండిత్ పీతవర్ణ పుష్పాలు, పీతవర్ణ వస్త్రాలతో విశేషంగా అలంకరించి, అమ్మవారికి మహాపూజలతో పాటు రుద్రయామల బగలా అష్టోత్తర నామార్చనలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బగలాముఖీ అమ్మవారిని దర్శనం చేసుకునేందుకు హాజరైన భక్తులు మొక్కులు చెల్లించుకోగా, తీర్థప్రసాదాలను అందజేశారు. ప్రత్యేక పూజలలో బగలాముఖీ ట్రస్ట్ అధికార సభ్యులు సూర్యకుమార్ గౌడ్, చెన్నాపూర్ మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, పత్రాల రాజుగౌడ్, కొంతాన్ పల్లి సత్యనారాయణ గౌడ్, రాజీపేట కిషన్, ఒర్రె మహేష్, ఒర్రె కార్తీక్, పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
సిద్దిపేట
బుధవారం | 22 జనవరి 2025 | www.navatelangana.com

పేర్లు రానివారు మరోసారి దరఖాస్తు చేసుకోండి

- మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల



నవతెలంగాణ- సిద్దిపేట

ఎవరికైనా నూతన ఆహార భద్రత కార్డుల, ఇందిరమ్మ ఇండ్లు అర్హులై ఉండి జాబితాలో పేర్లు రానట్లయితే మరల దరఖాస్తులు కలెక్టర్ కార్యాలయంలోనీ ప్రజాపాలన కార్యాలయంలో ఇవ్వాలని మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 4 సంక్షేమ పథకాలకు సంబంధించిన 1, 2, 9 వ వార్డులో వార్డు సభలు మంగళవారం నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ లు విజేందర్ రెడ్డి, నాయినీ చంద్రం, సతీష్, మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ లతో కలిసి ఆమె జాబితాలోని పేర్లను ప్రజల, ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో చదివి వినిపించారు. ఎవరైనా అర్హులను అనర్హులుగా జాబితాలో ఉన్నా, అనర్హులు అర్హులుగా జాబితాలో ఉన్నా ఇట్టి వార్డు సభలో అభ్యంతరాలను తెలపవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు అత్తు ఇమామ్, ఎర్రబోలు రాజిరెడ్డి, సాయి మల్లు, కనకరాజు, జంగాని శ్రీనివాస్, మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో మండలాన్ని ఆదర్శంగా నిలుపుదాం..



నవతెలంగాణ-కొండపాక

విద్యారంగంలో కుకునూరుపల్లి మండలాన్ని ఆదర్శంగా నిలుపుదామని ఎంఈఓ బచ్చలి సత్తయ్య అన్నారు. కుకునూరు పల్లి ఉన్నత పాఠశాలలో మంగళవారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులను అన్ని అంశాల్లో గుణాత్మకమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. కనీస సామర్థ్యాలతో పాటు పరిశీలనాత్మక బోధన సాగాలన్నారు. సమాజ భాగస్వామ్యంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. తల్లిదండ్రుల సమావేశాలను పకడ్బందీగా నిర్వహించి పిల్లల సామర్థ్యాలను చూపించాలన్నారు. అపార్ కార్డులు పూర్తయ్యేలా చూడాలన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించేలా కృషి చేయాలన్నారు. ఇంగ్లీష్ పై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించిన రవీందర్ ను ఈ సందర్భంగా సత్కరించారు. ఆర్పీలు శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ , సి ఆర్ పి సంతోష్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

- మర్కుక్ విద్యుత్ ఏఈ సుధీర్



నవతెలంగాణ-మర్కుక్

మండల పరిధిలోని అంగడికిష్టాపూర్‌లో గ్రామ పరిధిలో గల 132కేవీ సబ్ స్టేషన్లలో పరిధిలో చేబర్తి, అంగడికిష్టాపూర్ ,గణేష్ పల్లి, ఎర్రవల్లి , కరకపట్ల , దామరకుంట , వరదరాజపూర్ , ములుగు మండలంలోని అడవి మజీద్ సబ్ స్టేషన్లలో త్రీఫేస్ విద్యుత్ బుధవారం ఉదయం 10 గంటల నుండి 2:30గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మర్కుక్ విద్యుత్ ఏఈ సుధీర్ తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ సింగిల్ ఫేజ్ విద్యుత్ యథావిధిగా కోనసాగిస్తామన్నారు.కావున రైతులు ,ప్రజలందరూ గమనించి, సహకరించ గలరని ఆయన కోరారు.

రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసిన సీఈవో

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో సీఈవో రమేశ్ రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి సి.రమేశ్ పర్యవేక్షకులు శ్రీధర్, సీనియర్ సహాయకులు థాహెర్ ఖాన్ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి, డీపీఓ దేవకీ దేవి మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తల కోసమే గ్రామ సభలు

- బీఆర్ఎస్ గజ్వేల్ ఇన్చార్జి ప్రతాప్‌రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్

కాంగ్రెస్ కార్యకర్తల కోసమే గ్రామ సభలు ఏర్పాటు చేస్తున్నారని బీఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి విమర్శించారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆయన మాట్లాడుతూ అర్హులైన పేద ప్రజలను విస్మరించి కేవలం కాంగ్రెస్ కార్యకర్తలకు కోసమేనా సంక్షేమ ఫలాలు అందిస్తుందని విమర్శించారు.ప్రారంభమైన గ్రామసభలు కేవలం కాంగ్రెస్ కార్యకర్తల కోసమే ఏర్పాటు చేశారని ధ్వజమెత్తారు అసలైన నిరుపేదలకు అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన జాబితాలో ఉన్న వారికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కానీ రేషన్ కార్డులు కానీ ఇందిరమ్మ ఇండ్లు కానీ ఇచ్చినట్లయితే అధికారులు రాబోయే రోజులలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని అధికారులను హెచ్చరించారు.

లిస్టులో రాకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ-దుబ్బాక



వార్డు సభల్లో అర్హుల వివరాలను బహిరంగంగా చదివి వినిపించడం జరిగిందని, లిస్టులో పేరు రాకుంటే మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్ సూచించారు. మంగళవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని మల్లాయిపల్లి 1,చెల్లాపూర్ 2,3,దుంపలపల్లి 4,5 వార్డుల్లో నిర్వహించిన వార్డు సభల్లో భాగంగా ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా పథకాలకు ఎంపికైన లబ్ధిదారుల వివరాలను మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అధికం సుగుణ బాలకిషన్ గౌడ్,వార్డుల కౌన్సిలర్ల సమక్షంలో వెల్లడించారు. జాబితాలో లేని వారి నుండి కొత్తగా దరఖాస్తులు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గోనేపల్లి దేవలక్ష్మి,ఇల్లందుల శ్రీనివాస్,మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్,ఏఈ శ్రీకాంత్,సీనియర్ అకౌంటెంట్ అనిల్ రెడ్డి,ఆయా వార్డుల ఆఫీసర్లు,మున్సిపల్ సిబ్బంది పలువురున్నారు.

న్యాయవాదులకు ఆటల పోటీలు

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చెన్ రాజ్ పండరి ఆధ్వర్యంలో గజ్వేల్ న్యాయవాదులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమా నికి అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ప్రియాంక , చెస్, క్యారం ఆటలను ఆడి ప్రారంభించారు. ఈ కార్యక్రమాల్లో జడ్జ్ మాట్లాడుతూ న్యాయవాదులు ఎప్పుడు కేసులు వాదిస్తుంటారు. సంవత్సరానికి ఒకసారైనా ఇలా అందరూ న్యాయవాదులు కలిసి చెస్, క్రికెట్, వాలీబాల్, షటిల్, క్యారం లాంటి ఆటలు ఆడటం మానసికంగా ఉత్సాహన్నిస్థాయి అని అన్నారు. స్పోర్ట్స్ సెక్రెటరీ కనకయ్య జాయింట్ సెక్రటరీ కరుణాకర్, సీనియర్ న్యాయవాదులు వి.శ్రీనివాస్, బాలముకుందరెడ్డి, వి వి రమణ, హరిశంకర్, న్యాయవాదులు పాల్గొన్నారు.

గజ్వేల్ పాలిటెక్నిక్‌లో జిల్లా స్థాయి క్రీడలు ఏర్పాటు

నవతెలంగాణ-గజ్వేల్ : నెల 23, 24 తేదీల్లో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రభుత్వం మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ జిల్లా స్థాయి క్రీడోత్సవాలను గజ్వేల్ పాలిటెక్నిక్ కళాశాలలోనిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ సిహెచ్ వి కృష్ణారావు తెలిపారు. రెండు రోజుల్లో జరిగే కార్యక్రమాలకు ఉమ్మడి మెదక్ జిల్లా నుండి 15 ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్ విద్యార్థులు 1200 మంది పాల్గొంటారని ఆయన అన్నారు. ఈ క్రీడల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి , కళాశాల శాఖధిపతులు డాక్టర్ వేణు, సారంగపాణి తదితరులు పాల్గొంటారు.

గురుకుల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సిద్దిపేట: పట్టణంలోని తెలంగాణ మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో 5వ తరగతి, ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు అలాగే 6,7,8 తరగతులలో మిగిలిపోయిన సీట్ల కొరకు విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జ్యోత్స్న దేవి తెలిపారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఐదవ తరగతిలో మైనార్టీ విద్యార్థులకు 60 సీట్లు, ఇతరులకు 20 సీట్లు, అలాగే ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ ఒక్కో గ్రూపు 30 సీట్లు మైనార్టీలకు, ఇతరులకు 10 సీట్లు ఉన్నాయన్నారు. ఆసక్తి గల విద్యార్థులు జనవరి 18 నుంచి ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్ లో టీఎంఆర్ ఈ ఐ ఎస్ తెలంగాణ వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 7995057923, 8142657688 నంబర్లను సంప్రదించాలని కోరారు.

రూ.2లక్షల 50 వేలు ఎల్ఓసీ అందజేత

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామానికి చెందిన మన్నె రాజవ్వ అనారోగ్య కారణంతో హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్లో చెరగా వారికి చికిత్సా కోసం రూ.5 లక్షల వరకు ఖర్చు అవుతుంది అని వైద్యులు తెలిపారు. వారు గ్రామ సర్పంచ్ సదాశివ రెడ్డి కి విషయం చెప్పడంతో వెంటనే సిద్దిపేట కాంగ్రెస్ ఇన్చార్జి పూజల హరికృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. హరికృష్ణ మంత్రి కొండ సురేఖ ద్వారా బాధితునికి రూ.2 లక్షల 50 వేల ఎల్ఓసిని అందజేశారు. ఈ సందర్భంగా సదాశివ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని అన్నారు. ఎల్ ఓ సి అందజేసిన మంత్రి కొండా సురేఖకు హరికృష్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-సిద్దిపేట

22న గోనెపల్లి నుంచి మేడిపల్లికి వచ్చే 33కేవీ లైనులో అత్యవసర పని ఉన్నందున ఎల్సీ ఇవ్వడం జరుగుతుంది, మేడిపల్లి, ఇబ్రహీం నగర్, కస్తూరి పల్లి గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ రూరల్ ఏడీఈ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకువిద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, రైతులు, పరిశ్రమల వారు సహకరించాలని కోరారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

- జిల్లా కలెక్టర్ మను చౌదరి





నవతెలంగాణ-కొండపాక

అర్హత ఉన్నవారందరికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కొండపాక మండలం దర్గా గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలో పాల్గొన్నారు. గ్రామ సభల సందర్భంగా ప్రజా పాలన గ్రామ సభ ఉద్దేశాలను గ్రామ పంచాయతీ కార్యదర్శులు చదివి వినిపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో ఈ నెల 21 నుండి 24 వ తేదీ వరకు నాలుగు రోజులు ప్రజాపాలన గ్రామ, వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఇప్పటికే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు అధికారులు ఫీల్డ్ వెరిఫికేషన్ చేయడం జరిగిందని ఆ వెరిఫికేషన్ జాబితాను గ్రామసభల్లో సభ్యులకు వినిపించి అనర్హులు, అర్హత ఉండి జాబితాలో లేని వారి గురించి ఇక్కడ ఏర్పాటు చేసిన కౌంటర్లో దరఖాస్తులను స్వీకరించి మళ్లీ ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి తుది జాబితాను రూపొందించడం జరుగుతుందన్నారు. 2023 24 ఆర్థిక సంవత్సరంలో 20 రోజులు ఈజీఎస్‌లో కూలీలుగా పనిచేసే భూమిలేని రైతు కూలీలను ఎంపిక చేసి ఏడాదికి 12వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసాను, వ్యవసాయ యోగ్యమైన భూములను గుర్తించి రైతు భరోసా కింద ఏడాదికి ఎకరానికి రూ.12 వేల చొప్పున అందించడం జరుగుతుందని, ఇప్పటికే కొత్త రేషన్ కార్డుల జారీకి ,కార్డులో మార్పులు చేర్పుల కోసం ప్రజా పాలన కార్యక్రమం, సోషియో ఎకనమిక్ సర్వే ద్వారా సేకరించిన డాటా ఆధారంగా దరఖాస్తు చేసుకున్న వారి జాబితా సిద్ధం చేయడం జరిగిందని ఆ జాబితాలో అభ్యంతరాలు, అర్హత ఉండి జాబితాలో పేర్లు లేని వారు సభల్లో ఏర్పాటు చేసిన కౌంటర్ లో దరఖాస్తు చేసుకోవాలని గ్రామ/ వార్డు సభల సమావేశానికి రానివారు మండల కేంద్రాల్లో/ మున్సిపాలిటీల్లో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. మొత్తానికి ఇల్లు లేని వారు, పూరి గుడిసెలు, పెంకుటిల్లలో నిర్వహించే వారికి, వితంతువులకు, దివ్యాంగులకు, ట్రాన్స్ జెండర్‌లకు , వ్యవసాయ కూలీలకు ప్రాధాన్యత క్రమంలో ఇల్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం నిరంతర ప్రక్రియ కాబట్టి గ్రామ/వార్డు సభలో చదివే లిస్టులో పేర్లు లేని వారు ఎవరు ఆందోళన చెందకుండా గ్రామ/పట్టణ సభలు ,మండల కేంద్రాల్లో/ మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవ కేంద్రాలు, కలెక్టరేట్ ప్రజావాణి కార్యక్రమాలలో దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దారులు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పించాలని భారతీయ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి అన్నారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలో బియంయస్ అనుబంధ తెలంగాణ ఆటో, ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం వల్ల తెలంగాణలో ఆటో డ్రైవర్ల బతుకు రోడ్డు పాలు అయిందన్నారు. ఏడాది కాలంలో అనేక మంది డ్రైవర్లు ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ప్రాణాలు కోల్పోయారని అన్నారు. బ్యాంకుల ద్వారా ముద్రలోన్ సౌకర్యం కల్పించి ప్రైవేట్ ఫైనాన్సర్ల బారి నుంచి కాపాడాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని విస్మరిస్తే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. బియంయస్ ద్వారా ఆటో డ్రైవర్లకు రూ.15 లక్షల బీమా సౌకర్యం కల్పించడానికి త్వరలో బీమా శిబిరం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి హబీబ్, మాజీ సర్పంచ్ ఆది వేణుగోపాల్, పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్, నాయకులు ఆనందం, బాలా చారి,ఆటో డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

పథకాల ఎంపికలో అర్హుల కంటే అనర్హులే ఎక్కువ

- అధికారులతో వాగ్వాదానికి దిగిన సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు ఆలేటి యాదగిరి



నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర ప్రభుత్వం నాలుగు పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం ఏర్పాటుచేసిన గ్రామసభలో అర్హుల కంటే అనర్హుల జాబితా అనే ఎక్కువ ప్రదర్శించారని సీపీఐ(ఎం) సిద్దిపేట జిల్లా కమిటీ సభ్యుడు ఆలేటి యాదగిరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు ,రైతు భరోసా, ఆహార భద్రత, ఇందిరమ్మ భరోసా, పథకాలకు లబ్ధిదారుల ఎంపికైన లిస్టును గ్రామసభలో ప్రదర్శించడంతో ఒక్కసారిగా గ్రామసభకు హాజరైన అధికారులపై ప్రజలతో పాటు సీపీఐ(ఎం) నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని గ్రామసభల ద్వారా ఎంపిక చేస్తామని నాలుగు పథకాల జాబితాను అనర్హులతో ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా గ్రామాల్లో అర్హులైన వారికి ప్రభుత్వ పథకాలు అందించాలని లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా గ్రామానికి చెందిన గ్రామస్తులు గ్రామ సభకు హాజరైన అధికారులకు గ్రామ సభలో ప్రదర్శించిన అనర్హుల జాబితాను నిలిపివేసి తిరిగి సర్వే చేసి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని వారు వినతి పత్రాన్ని అందజేశారు .

ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేయాలి

- సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి డిమాండ్



నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్

ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం వెంటనే పర్మినెంట్ చేసి కనీస వేతనం రూ.26 వేల చెల్లించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఏఎన్సీ బీపీ, టెస్టు టార్గెట్ పెట్టకూడదని, స్పూటం డబ్బాలను తేవాలని ఒత్తిడి చేయడం సరికాదని, 2ఏండ్ల క్రితం లెప్రసి సర్వే చేసిన డబ్బులను ఇంతవరకు ఇవ్వకుండా ఆలస్యం చేయడం దుర్మార్గం అని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి గోపాలస్వామి డిమాండ్ చేశారు. ఆశా కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా ఆశా వర్కర్లు సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .దేశవ్యాప్తంగా ఆశాలు పది లక్షల మంది పని చేస్తున్నారు. వీరంతా మహిళలు, బడుగు, బలహీన వర్గాలకు చెందినవారు. 45, 46వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసుల ప్రకారం ఆశాలను కార్మికులుగా గుర్తించాలి డిమాండ్ చేసినారు. కనీస వేతనం పిఎఫ్, ఈఎస్ఐ, సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేకపోవడం దేశానికే అవమానకరం అని అన్నారు .ఆశాలకు పనిభారం తగించాలి, ఏఎన్సి బి పి షుగర్ కేసుల టార్గెట్లు రద్దుచేయాలి. ఆదివారం పండుగలు, ఆనారోగ్యానికి గురైనప్పుడు కూడా ఆశాలకు సెలవులు ఇవ్వాలి. సిద్దిపేట ఇతర మున్సిపల్ పట్టణాలల్లో మరియు కొన్ని గ్రామాలల్లో రెండు వేల జనభా నుండి పది వేల జనభా వరకు ఉన్నది. దీని వల్ల పని భారంతో పాటు సరియైన సేవలు అందించలేకపోవుచున్నారు. జనాభా పరిమితి ప్రకారం ఆశాలను పెంచాలిని డిమాండ్ చేశారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖ అధికారికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి గొడ్డుబర్ల భాస్కర్, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి బి.ప్రవీణ,అధ్యక్షురాలు మంజుల, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సుజాత,మాలతి,శ్రీలత,భూలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

భూమిలేని కూలీలకు రూ.12వేలు అమలు చేయాలి

- ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మభరోసా,లబ్ధిదారుల ఎంపిక గ్రామ సభలో ఎంపిక చేయాలి
- సీపీఐ(ఎం) వెలికట్ట శాఖ కమిటీ డిమాండ్

నవతెలంగాణ-కొండపాక

ప్రభుత్వం ప్రకటించినటువంటి ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మ భరోసా, భూమి లేని వ్యవసాయ కూలీలకు రూ, 12వేలు ఇస్తామన్న ప్రభుత్వ హామీని వెంటనే అమలు చెయ్యాలని సీపీఐ(ఎం) వెలికట్ట గ్రామ శాఖ కమిటీ ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేసారు. మంగళవారం జరిగిన గ్రామసభల్లో అధికారులు లబ్ధిదారులను ప్రకటించారు. అందులో చాలా అవకతవకలు ఉన్నాయని, ఆ లిస్టుల్లో ఎలాంటి పారదర్శకత లేదు రాజకీయ నాయకులు ప్రకటించిన లిస్టు లాగా ఉందని అందులో నిజమైన అర్హులు లేరు. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు రూ, 12వేలు ఇస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి, తీరా అమలు చేయడానికి ఉపాధిహామీ పనిదినాలు కొలమానంగా తీసుకోవడం సరికాదన్నారు. వెంటనే గ్రామ సభలు నిర్వహించి గ్రామసభల్లో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి ఇవ్వాలని ఉపాధిహామికి సంబంధం లేకుండా వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మ భరోసా, రూ,12వేలు ఇవ్వాలని, లబ్ధిదారులను గ్రామ సభల్లో ఎంపిక చెయ్యాలని కోరారు. ఎలాంటి సంబంధం లేకుండా అర్హులైన రైతులందరికీ రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో మండల వ్యాప్తంగా ప్రజలను సమీకరించి సీపీఐ (ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేయవలసి వస్తుందని ప్రభుత్వాన్ని, అధికారులను హెచ్చరించారు.

వాగ్దానాలు నిలబెట్టుకోవడమే ప్రభుత్వ ధ్యేయం

- గ్రామ సభలో ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ
- రూ.1.60 వేల కోట్ల అప్పులు ప్రభుత్వం చెల్లింపులు
- అర్హులందరూ సంక్షేమ పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని సూచన
- బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-బెజ్జంకి

పదేళ్ల పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మెజారిటీ ప్రజలు నమ్మలేకనే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం ఇచ్చారని, ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవడమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనా రాయణ ప్రజలకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై నిర్వహించిన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పారదర్శకంగా కృషి చేస్తోందని అర్హులందరూ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు,నూతన రేషన్ కార్డుల జారీకి దరఖాస్తులు చేసుకోవాలన్నారు.అనంతరం గ్రామంలోని పలువురి బాధిత కుటుంబ సభ్యులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

అర్హులందరికీ పథకాలందించాలి:బీఆర్ఎస్

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు బీఆర్ఎస్ శ్రేణులు వినతిపత్రమందజేశారు.పూర్తి స్థాయిలో రైతులకు రుణమాఫీ చేయకుండా చేశామని ప్రభుత్వం మోసపూరిత ప్రకటనలు చేసిందని బీఆర్ఎస్ శ్రేణులు గ్రామ సభలో ఆరోపించారు. దీంతో గ్రామ సభ రసభసాగా మారింది. బీఆర్ఎస్ శ్రేణులు వ్యవహరించిన తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రజలేవ్వరూ ఆందోళన చెందవద్దని ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

పార్టీలకతీతంగా అభివృద్ధికి పని చేద్దాం..

- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్
- నూతన పీఏసీఎస్ భవన ప్రారంభించిన కేంద్ర మంత్రి, ఎమ్మెల్యే
- పీఏసీఎస్ బలోపేతానికి తోడ్పడాలని విజ్ఞప్తి
- మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు అందించాలని ప్రభుత్వానికి సూచన



నవతెలంగాణ-బెజ్జంకి

కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి పార్టీలకతీతంగా జెండాలను, ఎజెండాలను,బేషజాలను పక్కనపెట్టి పని చేద్దామని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ,అయా పార్టీల ప్రజాప్రతినిధులకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సూచించారు. మంగళవారం మండల కేంద్రంలో రూ.3 కోట్ల నాబార్డు నిధులతో పూర్తయిన పీఏసీఎస్ భవనాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ బాను ప్రసాద్ రావు,డీసీఎంఎస్ చైర్మెన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, ఏఎంసీ చైర్మెన్ పులి క్రిష్ణ, పీఏసీఎస్ చైర్మెన్ తన్నీరు శరత్ రావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం కేంద్ర మంత్రి బండి సంజయ్ ఏసీ పంక్షన్ హాల్ ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణలో 30 లక్షల మంది రైతులకు కేంద్ర ప్రభుత్వం ప్రతి యేటా రూ.6 వేలు కిసాన్ సమ్మాన్ నిధులు రైతుల ఖాతాల్లో పెట్టుబడి సహాయంగా జమ చేస్తోందని, యూరియా కొరత లేకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటూ ఎరువులపై సుమారు రూ.30 వేల కోట్ల సబ్సిడీని తెలంగాణ రైతులకు అందించిన ఘనత మోదీదేనన్నారు. యూరియా బస్తా మీద రూ. 2,236 లు సబ్సిడీ అందజేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో సర్పంచులు గ్రామాల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేశారని..అభివృద్ధి పనుల బిల్లులను ప్రభుత్వం వెంటనే అందించాలని సూచించారు.అనంతరం కేంద్ర మంత్రిని శాలువ కప్పి శన్మానించి జ్ఞాపికలు అందజేశారు. పీఏసీఎస్,డీసీసీబీ సిబ్బంది,అయా గ్రామాల రైతులు, నాయకులు హాజరయ్యారు.

కార్మికులకు డిసెంబర్ నెల వేతనాలు చెల్లించాలి

- మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ డిమాండ్

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్

మున్సిపల్ కార్మికుల డిసెంబర్ నెల వేతనాలు వెంటనే చెల్లించాలని మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవి కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం 5 గంటలకు సిద్దిపేట మున్సిపల్ కార్యాలయం ముందు డిసెంబర్ నెల వేతనాలు చెల్లించాలని మెరుపు సమ్మెకు దిగారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ఫోన్ ద్వారా సానిటరీ ఇన్స్పెక్టర్ మాధవితో మాట్లాడి రెండు రోజుల్లో సమస్య పరిష్కారం చేస్తారని హామీ ఇవ్వడంతో సమ్మెను విరమించారు అని తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ డిసెంబర్ నెల వేతనాలు ఇవ్వకపోవడంతో తెలుగు రాష్ట్రాలలో ముఖ్యమైన పండుగ అయినటువంటి సంక్రాంతి పండుగకు మున్సిపల్ కార్మికులు పస్తులు ఉండాల్సిన పరిస్థితి వచ్చిందని ఇలాంటి పరిస్థితి సరికాదంటూ ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు ఎన్ని రోజులు ఆగినప్పటికీ ఇప్పటికీ వేతనాలు వేయకపోవడంతో మెరుపు సమ్మెకు దిగాల్సి వచ్చిందన్నారు. ఇప్పటికైనా మున్సిపల్ పాలకవర్గం రెగ్యులర్గా నెల రాగానే ఐదు లోపు జీతాలు వేయాలని లేనిపక్షంలో ఆందోళనలో కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ సమ్మె కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు గుర్రం నరసింహులు, దొబ్బెట రాజయ్య, వినోద, సిద్దులు, నరసింహులు, యాదగిరి, బాలయ్య కుమారు, బాల నరసయ్య, కవిత, నరసవ్వ మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



గ్రామ సభల్లో అధికారుల నిలదీత

నవతెలంగాణ-నంగునూరు



అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక లో తమ పేర్లు ఎందుకు రాలేదని, అనర్హత గల వారి పేర్లు ఎలా లిస్టులో ఏలా వస్తాయని గ్రామసభల్లో అధికారులను గ్రామస్తులు నిలదీశారు.రేషన్ కార్డు అర్జీ దారులు గ్రామ సభల్లో ఆందోళనలకు దిగారు. మంగళవారం నంగునూరు మండల కేంద్రంతో పాటు పాలమాకుల, ముండ్రాయి, గట్ల మల్యాల, సంతోష్ నగర్, కోనాయిపల్లి, తిమ్మాయిపల్లి గ్రామాల్లో అధికారులు ప్రజా పాలన గ్రామ సభలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అర్హులందరికీ పేర్లు వచ్చాకే ఫైనల్ లీస్ట్ అవుట్ తో గ్రామ సభలు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. ప్రజాపాలన కార్యక్రమం నిరంతర ప్రక్రియ అని అధికారులు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ ప్రజలు తమ పేర్లు లీస్ట్ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు గొడవలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు అనడంతో పాలమాకుల గ్రామంలో కాసేపు ఇరువర్గాల మధ్య గొడవకు దారి తీసింది. దీంతో రాజగోపాల్ పేట ఎస్సై ఎం.డి. ఆసీఫ్, పోలీస్ బృందంతో అక్కడ చేరుకుని నచ్చజెప్పడంతో గ్రామ సభ సజావుగా కొనసాగింది. మండల వ్యాప్తంగా గ్రామ సభలను పూర్తిగా పోలీసుల పహారా లోనే అధికారులు సమావేశానికి హాజరై గ్రామ సభలు నిర్వహించారు.

విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంచేందుకు కృషి

నవతెలంగాణ-గజ్వేల్, గజ్వేల్‌రూరల్



గజ్వేల్ మండలం అహ్మదీపూర్ కాంప్లెక్స్ పరిధిలో ప్రాథమిక స్థాయి పాఠశాల సముదాయ సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమములో మండల విద్యాధికారి కృష్ణా పాల్గొని మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించే దిశగా అందరం కలిసి కట్టుగా ఉండి కృషి చేద్దాం అన్నారు. ప్రతిరోజు విద్యార్థుల హాజరు శాతం పెంచడానికి గాను ఎఫ్ఆర్ఎస్ కార్యక్రమం క్రమంగా అమలు చేయాలని కోరారు. విద్యార్థులలో విద్య లక్ష్యాలను సాధించడానికి గాను ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో భాగంగా సమీక్షలు నిర్వహించి వాటి అమలుకు కృషి చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అపార్ కార్డులు విద్యార్థి తల్లిదండ్రుల అనుమతితో ప్రతి ఒక్కరికి అపార్ కార్డు ఆవశ్యకతను తెలుపుతూ ప్రతి విద్యార్థికి కార్డు ఉండేలా చూడాలని సూచించారు. మధ్యాన భోజనం సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని రైస్ నిల్వ ఉండే ప్రదేశం క్రిమి కీటకాలు చేరకుండా చూడాలని సూచించారుఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ టీచర్ హాఫిజ్, ఆర్పీలు రవీందర్, లింగం , మరియ టీచర్లు పాల్గొన్నారు.

రోడ్డు నిబంధనలపై అవగాహన

నవతెలంగాణ-మర్కుక్



జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల భాగంగా మండల పరిధిలోని వరదరాజుపూర్ గ్రామంలో మర్కుక్ హెడ్ కానిస్టేబుల్ యాదయ్య, సిబ్బందితో కలిసి వాహనదారులకు యువకులకు ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ,తదితరులున్నారు.

ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలి

-సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి

నవతెలంగాణ-సిద్ధిపేట



విద్యుత్ రంగంలో పనిచేస్తున్న ఆర్టిజన్లను ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం వెంటనే కన్వర్షన్ చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపాలస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యుత్ జేఏసీ పిలుపులో భాగంగా సిద్దిపేట విద్యుత్ భవన్ వద్ద జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా గోపాలస్వామి దీక్షలో కూర్చున్న వారికి సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కన్వర్షన్ చేసిన తర్వాతనే ఉద్యోగుల భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. వీరు లేకుంటే విద్యుత్తును ప్రజలకు అందించేవార అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర వహిస్తున్న విద్యుత్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ దీక్షలో టీవీ ఏసి జేఏసీ జిల్లా కన్వీనర్ బైరయ్య, జిల్లా జాయింట్ సెక్రటరీ రవికుమార్ గౌడ్, కొ కన్వీనర్ పెరిక సందీప్, నాగేందర్ రెడ్డి, భూపతిరాజు, సుధాకర్, విష్ణు, జీవీస్ కృష్ణ, సురేష్, గుర్రం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రూ.2 లక్షల రుణమాఫీని వెంటనే చేయాలి

-జిల్లా కలెక్టర్కు వినతిపత్రం రాసి పంపిన మోతే గ్రామ ప్రజలు

నవతెలంగాణ-మిరుదొడ్డి



రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం సరికాదని మోతె గ్రామం రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం అక్బర్ పేట భూంపల్లి మండలం మోతే గ్రామానికి చెందిన రైతులు గ్రామసభలో కలెక్టర్కు రైతులకు రుణమాఫీ చేయాలని తీర్మానం చేసి పంపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి మళ్లీ ప్రజలను మభ్యపెడుతుందని మండిపడ్డారు. వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతుల 2లలక్షల రుణమాఫీ చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు లేఖ రాసి అందించారు. ఈ కార్యక్రమంలో మొదటి గ్రామ మాజీ సర్పంచ్ కాలేరు శ్రీనివాస్, బోరం రాజేశ్వర్, రజిత ప్రభాకర్ రెడ్డి యాదమ్మ పాల్గొన్నారు.

ధర్నాలో పాల్గొనాలని ప్రజాప్రతినిధులకు ఆహ్వానం

- జేఏసీ నాయకులు

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాలను రెవెన్యూ డివిజన్గా ఏర్పాటు చేయాలని కోరుతూ ఈ నెల 30న చేర్యాల పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద జేఏసీ ఆధ్వర్యంలో జరగనున్న మహాధర్నాలో పాల్గొనాలని జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య, మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు జయచందర్లను జేఏసీ చైర్మెన్ వకులాభరణం నర్సయ్య పంతులు ఆధ్వర్యంలో కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య,కొంగరి వెంకట మావో, బూరుగు సురేష్ గౌడ్,పుర్మ వెంకట్ రెడ్డి, ఒగ్గు రాజు తదితరులు పాల్గొన్నారు.

వయస్సును పెంచే ఆలోచన విరమించుకోవాలి

-టీపీటీఎఫ్ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ-దౌల్తాబాద్



ఉద్యోగ విరమణ వయస్సును పెంచే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని టీపీటీఎఫ్ దౌల్తాబాద్ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండల కేంద్రం బాలుర ఉన్నత పాఠశాలలో టీపీటీఫ్ క్యాలెండర్ మండల విద్యాధికారి గజ్జల కనకరాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ విరమణ వయసు 58 సంవత్సరాలు ఉండాలన్నారు. పాఠశాలల సౌకర్యాలు, ఉపాధ్యాయుల సమస్యల కోసం టీపీటీఎఫ్ నిరంతరం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి శ్రీధర్, జిల్లా కౌన్సిలర్ వెంకటేశం, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అఫ్జల్ హుస్సేన్, గోపాల్ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేద ప్రజలకు ఆర్థిక భరోసా

-ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్

నవతెలంగాణ-మర్కుక్



సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఆర్థిక భరోసా కలపిస్తుందని ఎంపీటీసీల ఫోరం మర్కుక్ మాజీ మండలాధ్యక్షులు రాజమైన కృష్ణ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన ఎం.డి మౌలానాకు రూ. 19.500 చాకలి రాములమ్మకు రూ. 20వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాధరి బాలనర్సయ్య , పత్తి అంజనేయులు, చంద్రం గౌడ్, తదితరులున్నారు.

అహ్మదీపూర్ గ్రామంలో గ్రామసభ ప్రశాంతం

నవతెలంగాణ-గజ్వేల్



గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో ప్రజాపాలన - గ్రామ సభను స్పెషల్ ఆఫీసర్ కే. శ్రవణ్ కుమార్ ,పంచాయతీ సెక్రెటరీ కుమారస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా, వచ్చిన రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్ల కోసం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, సభలో వివరించారు. రేషన్ కార్డులు రానివారు ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు వారి పేర్లు రాకుంటే అధికారులకు మరొక దరఖాస్తు ఫారాని నింపి, ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిలో గజ్వేల్ సిఐ సైదా, ఏపీఓ, సురేందర్, ఏ ఈ ఓ, అనుష, ఆర్ఐ సంతోష్, పాల్గొన్నారు.

పోలీస్ పహారాలో గ్రామసభలా..!

నవతెలంగాణ-నంగునూరు

సంక్షేమ పథకాలను పొందేందుకు పోలీస్ పహారాలో గ్రామసభ లా నిర్వహించడం ఏమిటని బీఆర్ఎస్వీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి దాసరి రమేశ్, నియోజకవర్గ యువ నాయకులు కొండిల్ల రాజు, పాపి గారి నరేశ్ లు కాంగ్రెస్ని డిమాండ్ చేశారు. మంగళవారం నంగునూరు మండల కేంద్రం లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 13 నెలల నుండి అబద్దాలతో కాలం గడుపుతున్న కాంగ్రెస్ పార్టీకి,అసలు సిసలైన ప్రజా వ్యతిరేకత ప్రారంభం అవుతుందని ఎద్దేవా చేశారు. తక్షణమే అబద్దాలతో అధికారంలోకి వచ్చిన మీరు ప్రజలకు ఇచ్చిన అన్నీ రకాల హామీలు అమలు చేసే వరుకు కేసీఆర్, హరీశ్ రావు నాయకత్వంలో ప్రజలే వెంటే ఉంటామని చెప్పారు.

ముచ్చటగామూడోసారి వాయిదా.!

నవతెలంగాణ-దుబ్బాక



మాఘ అమావాస్య సమీపిస్తున్న వేళ జాతరకు సంబంధించిన ఏర్పాట్లు ప్రారంభమైనాయి. అక్బర్ పేట భూంపల్లి మండలం రామేశ్వరంపల్లి పరిధిలోని కూడవెల్లి రామలింగేశ్వరాలయంలో జరిగే మాఘ అమావాస్య జాతరకు సంబంధించిన టెండర్లను దక్కించుకునేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రాకపోవడంతో తరచూ వాయిదా పడడం ముచ్చటగా ఇది మూడోసారి. ప్రతి ఏటా జాతరకు సంబంధించిన ఆదాయ, వ్యయ టెండర్ల ప్రక్రియను దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు నిర్వహిస్తారు. ఈ నెల 6,16,21న ఈ జాతరకు సంబంధించిన ఆదాయ,వ్యయ టెండర్లకు పిలువగా.. కొబ్బరికాయల అమ్మకానికి, మరి కొన్నింటికి వ్యాపారస్తులు ఆసక్తి కనబరచడం లేదని ఈవో విశ్వనాథ శర్మ తెలిపారు. కాగా ఈ నెల 29 నుంచి జాతర ప్రారంభం కానున్నది.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి

-బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ సంపత్ రెడ్డి

నవతెలంగాణ-సిద్ధిపేట



ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు అర్హులైన అందరికి ఇవ్వాలి, లేకుంటే ప్రభుత్వ చేసిన మోసం మీద పోరాటాలు చేస్తామని బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ సంపత్ రెడ్డి తెలిపారు. మంగళవారం నాలుగో వార్డులో జరిగిన వార్డు సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన జాబితా లో వందలాదిమందికి ఇందిరమ్మ ఇండ్లు రాలేదనీ, కారణాలు ఏమిటో చెప్పాలనీ, రిమార్కు చెబితే మేము వారికి చెప్పే అవకాశం ఉందనీ అన్నారు. దరఖాస్తు చేసిన వారికి రసీదు ఇవ్వాలనీ, ప్రభుత్వం పారదర్శకంగా ఎంపిక చేయాలని ప్రత్యేక అధికారిని బీఆర్ ఎస్ నాయకులు నిలదీశారు.

మల్లన్న ఆలయ నిత్య ప్రసాద వితరణకు విరాళం

నవతెలంగాణ-కొమురవెల్లి



మల్లికార్జునస్వామి నిత్య ప్రసాద వితరణ పథకానికి హైదరాబాద్ చెందిన రాగం సంజయ్ యాదవ్, రాగం జంగయ్య యాదవ్ లు మంగళవారం రూ 1,00,116 విరాళంగా చెల్లించి మహారాజ పోషకులుగా సభ్యత్వం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈ ఓ రామాంజనేయులు మాట్లాడుతూ ఆలయం వద్ద త్వరలో 100 గదుల వసతి గృహాల సముదాయాన్ని నిర్మిస్తున్నామని ఆసక్తి కలిగిన దాతలు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, భక్తులు రాగం శంకర్ యాదవ్, బొల్లారం జగదీష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు

మండలాల్లోని పలు గ్రామసభల్లో గందరగోళం

నవతెలంగాణ-గజ్వేల్రూరల్



కారు గ్యారెంటీ అంటూ రేవంత్ సర్కార్ సామాన్య ప్రజల జీవితాల్లో చీకటిని నింపిందని గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య ముదిరాజ్ అన్నారు. మంగళవారం ప్రజ్ఞాపూర్ మూడవ వార్డులో వార్డు సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మెన్ ఎన్సీ రాజమౌళి, వైస్ చైర్మన్ జక్కియోద్దీన్, కమిషనర్ నరసయ్య, హాజరయ్యారు. అనంతరం సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మొదలైంది. కాసేపు సజావుగా సాగిన వార్డు సభ ఒక్కసారిగా గందరగోలన్ని సృష్టించింది. అన్ని అర్హతలు ఉన్న లబ్ధిదారులకు ఎలాంటి లబ్ది చేకూరాకపోవడంతో కౌన్సిలర్ మార్కంటి వరలక్ష్మి కనకయ్య అధికారులను, కాంగ్రెస్ నాయకులను నిలదీశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు పూర్తిగా విఫలమైం దన్నారు. విచ్చలవిడిగా హామీలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పటూ చేసుకొని ఇప్పుడు 13నెలలు అయినా యే ఒక్క హామీని అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు.

బెజ్జంకి : రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హుల ఎంపికకు నిర్వహించిన దాచారం గ్రామ సభ రసభసాగా మారి రద్దుదైంది. అందరికీ సంక్షేమ పథకాలు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని బీజేపీ మండలాధ్యక్షుడు కొలిపాక రాజు,బీఆర్ఎస్ నాయకుడు దీటీ బాలనర్స్ అధికారు లపై అగ్రహం వ్యక్తం చేశారు. ఇంటింటి సర్వేలో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగా సంక్షేమ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక చేయకుండా తూతూ మంత్రంగా లబ్ధిదారుల జాబిత ప్రకటించ డం ప్రజలను ప్రభుత్వం మోసం చేయడమేనని, ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన ఆరు గ్యారం టీలు,రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేయా లని బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

సిద్దిపేటఅర్బన్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, రేషన్ కార్డుల జారీ, ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ఈ నాలుగు పథకాలపై సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్పల్లి , బక్రి చేప్యాల, నాంచార్ పల్లి, వెల్కటూర్ గ్రామాల్లో మంగళవారం మండల స్థాయి అధికారులు గ్రామసభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయా గ్రామాలలో మండల స్థాయి అధికారులు గ్రామ సభలకు హాజరయ్యారు. సిద్దిపేట అర్బన్ మండలం ఏన్సాన్పల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో గందరగోల పరిస్థితిలు నెలకొన్నాయి. అధికారులు నాలుగు పథకాలపై జిల్లా యంత్రాంగం నుంచి వచ్చిన జాబితాను ప్రకటించడంతో గ్రామసభలో గందరగోళం నెలకొంది. అధికారులు మాట్లాడిన తర్వాత బీఆర్ఎస్ నాయకులు నాగుల ప్రశాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ పథకాలతపై, పనితీరుపై విమర్శించడంతో అక్కడే ఉన్న కాంగ్రెస్ నాయకులు వాగ్వివాదానికి దిగారు. దీంతో ఇరువురి మధ్య కాసేపు వాదోపవాదాలు జరిగాయి. ఒకరి ప్రభుత్వం పై మరొకరు విమర్శలు చేసుకున్నారు. బిఆర్ఎస్ మహిళా నాయకురాలు చంద్రకళ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ అనర్హులను జాబితాలో చేర్చారు అర్హులను వదిలిపెట్టారంటూ నిలదీశారు. గ్రామస్తులు కూడా అధికారులు ప్రకటించిన జాబితా పూర్తిస్థాయిలో అర్హుల జాబితా కాదని మరోసారి పరిశీలించాలని అనర్హులను జాబితా నుండి తొలగించి అర్హుల నుండి దరఖాస్తులు స్వీకరించి పూర్తిస్థాయిలో పరిశీలన చేయాలని కోరారు. అధికారులు కలుగజేసుకొని తప్పకుండా దరఖాసులను స్వీకరిస్తామని మరోసారి పరిశీలిస్తామని హామీ ఇవ్వడంతో గొడవ సద్దుమణిగింది. సభలో ఎంపీ ఓ వేణుగోపాల్, కాంగ్రెస్ అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి, స్థానిక నాయకులు ప్రశాంత్, కృష్ణమూర్తి నారాయణ రెవెన్యూ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

నవతెలంగాణ-చేర్యాల



చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21నుంచి 24వ వరకు గ్రామ,వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అందులో అర్హత ఉన్న ప్రతి వారందరిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక చేస్తామని తెలిపారు. ఇప్పటికే అధికారులు వీటిపై ఫీల్డ్ వెరిఫికేషన్ చేశారన్నారు.2023-24 సంవత్సరంలో 20 రోజులు ఉపాధి కూలీలుగా పనిచేసి భూమి లేనటువంటి రైతు కూలీలకు సంవత్సరానికి రూ. 12 వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వడం జరుగుతుందని, వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా అందిస్తారని, ఇందిరమ్మ ఇళ్లలో వితంతువులకు, దివ్యాంగులకు, ట్రాన్స్ జెండర్లకు ప్రాధాన్యత క్రమంలో ఇల్లు కేటాయించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎండీ. మహబూబ్ అలీ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి టి.రాధిక,ప్రత్యేక అధికారి నాగరాజు, మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్ స్వామి, పంచాయతీ కార్యదర్శి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రాష్ట్ర టాలెంట్ టెస్ట్లో ఇర్కోడ్ సెకండ్ ర్యాంక్

-ప్రిన్సిపాల్ రవిందర్ గౌడ్

నవతెలంగాణ-సిద్దిపేటరూరల్



తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్లో సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ మోడల్ స్కూల్ పదవ తరగతి విద్యార్థి భార్గవ్కి స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించినట్లు ప్రిన్సిపాల్ రవిందర్ గౌడ్ తెలిపారు. హైదరాబాదులోని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్ చేతుల మీదుగా అవార్డు పురస్కారం అందుకున్నారు. అవార్డు వచ్చిన సందర్భంగా విద్యార్థికి పాఠశాల ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

బాధితులకు ఆపన్న హస్తం చేయూత

- గజ్వేల్ మండలం బంగ్లా వెంకటాపూర్లో 101వ కార్యక్రమం

నవతెలంగాణ-గజ్వేల్రూరల్



అభాగ్యులకు ఆపన్న హస్త మిత్రబృందం అండగా ఉంటుందని ఆపన్న మిత్రబృందం అధ్యక్షులు పాషికంటి బాల్ చంద్రం అన్నారు. మంగళవారం గజ్వేల్ మండలం లోని బంగ్లా వెంకటపూర్ గ్రామంలోని రెండు నిరుపేద కుటుంబాలకు సహాయం చేయడం జరిగింది.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ100వ కార్యక్రమం,101 కార్యక్రమం బంగ్లా వెంకటపూర్ గ్రామంలోని చేశామన్నారు. ఇటీవ ల ఒక నిరుపేద కుటుంబానికి చెందిన నర్సింలు, అనే వ్యక్తి చనిపోవడం జరిగిందని, తన భార్య అయినటువంటి స్వప్నకి కూడా ఆరోగ్యం సహకరించక ఇంటిపట్టునే ఉంటుందన్నారు. వృద్ధుడైనటువంటి తన తండ్రిని, సాత్విక అనే చిన్న కుమారుడీని చూసుకుంటూ జీవిస్తుందన్నారు. వీరికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందించ మన్నారు. అంతేకాకుండా101 వ కార్యక్రమం బంగ్లా వెంకటాపూంలో తల్లి మరణంతో అనాథలైన ముగ్గురు చిన్నారులు అనే కథనం చాలామందికి తెలిసిన విషయమేనని పేర్కొన్నారు. వీరికి రూ.15 వేల ఆర్థిక సహాయం అందించమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, సభ్యులు కొలిచెలిమే స్వామి, మంగళ సాయి, శైలజ,,సత్యనారాయణ, గిరిబాబు, మల్లేశం, అరవింద్, భాస్కర్ రెడ్డి, అభినవ్ కృష్ణ,రాజు తో పలువురు గ్రామస్తులు , ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం

- కాంగ్రెస్ దుబ్బాక ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-మిరుదొడ్డి



గ్రామాలను అభివృద్ధి చేయడానికి నిరంతరం చేస్తామని కాంగ్రెస్ దుబ్బాక ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.అక్బర్ పేట భూంపల్లి మండలంలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం లోని ప్రతి గ్రామ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పనులు ప్రారంభం చేస్తామని అన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్న వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ ద్వారా సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు గాను చిట్టాపూర్ గ్రామంలో రూ.12 లక్షలు, బేగంపేట గ్రామంలో రూ.5లక్షలు, వీరారెడ్డి పల్లి గ్రామంలో, బండ మల్లన్న దేవాలయం వద్ద రూ.20 లక్షలతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాతూరి వెంకటస్వామి గౌడ్ సుమలత నర్సా గౌడ్ ప్రతాప్ మాధవ్తో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పలు మండలాల్లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు







నవతెలంగాణ-నంగునూరు

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల పురస్కరించుకుని మంగళవారం నంగునూరు మండలం రాజగోపాల్ పేట ఎస్సై అసీఫ్ సిబ్బందితో కలిసి తిమ్మాయిపల్లి గ్రామంలో వాహనదారులు యువకులు ప్రజలకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారులు నిబంధనలను పాటించాలని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరమని, వాహనం నడిపేటప్పుడు వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని వివరించారు.

తొగుట: వాహనదారులు ట్రాఫిక్, రోడ్డు నిబంధనల పాటించాలని తొగుట ఎస్ఐ రవికాంత్ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా తొగుట టీ రోడ్డు వద్ద వాహనదారులక్కు, యువకులకు ట్రాఫి క్, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూన ప్రతి వాహన దారుడు నిబంధనలను పాటించాలని సూచించారు. మద్యం సేవించి ఆటోలు నడపవద్దని హెచ్చరించారు. పరిమి తికి మించి ఆటోలో ప్యాసింజ ర్లో ఎక్కించుకో వద్దన్నా రు. వాహనాల కు సంబం ధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని చెప్పారు.

గజ్వేల్ రూరల్: యువకులు గంజాయి మత్తు పదార్థాలకు బానిసలుగా మారవద్దని గజ్వేల్ సీఐ బి సైదా అన్నారు. మంగళవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో గజ్వేల్ మండలం అహ్మదీపూర్లో యువకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గ్రామంలో యువకులు మత్తు పదార్థాలకు బానిసలుగా మారి భవిష్యత్తును అంధకారం చేసుకోవద్దన సూచించారు. మత్తు పదార్థాల వినియోగంతో నేడు యువత భవిష్యత్తు ప్రమాదంలో వుందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, వాహనాలకు సంబంధించిన డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించా రు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

దేవాదాయ భూముల అక్రమ రిజిస్ట్రేషన్లను ఆపాలి

- తహసీల్దార్ కి వినతి పత్రాన్ని అందజేసిన గ్రామస్తులు

నవతెలంగాణ-వర్గల్



మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయ భూములను అక్రమంగా కొందరు దళారులు రిజిస్ట్రేషన్కి పాల్పడుతున్నారని, దేవాదాయ భూములను రక్షించాల్సిందిగా వర్గల్ గ్రామ ప్రజలు మండల తహసీల్దార్ కి వినతి పత్రన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. వేణుగోపాల స్వామి ఆలయానికి చెందిన వివిధ సర్వే నెంబర్లలో 46 ఎకరాల భూమి ఉన్నది, ఈ భూమిని కొన్ని సంవత్సరాలుగా కొంతమంది దేవాదాయ శాఖకు కౌలు చెల్లిస్తూ సాగు చేస్తున్నారు. ఇటీవల కొంతమంది దళారులు చౌరవచూపి దేవాలయ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని అన్నారు. దేవాలయానికి సంబంధించిన భూమి ఇతరులకు రిజిస్ట్రేషన్ ద్వార బదిలీ కాకుండా నిషేది జాబితాలో చేర్చాల్సిందిగా వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. మాజీ సర్పంచులు గోపాల్ రెడ్డి, యాదగిరి గౌడ్, నాయకులు వేలూరి కిష్టారెడ్డి, గోవర్ధన్ రెడ్డి, బాల్ రెడ్డి, మల్లా రెడ్డి, తదితరులు వినతిపత్రాన్ని అందజేశారు.

రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ

- జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి దేవకీ దేవి

నవతెలంగాణ-నంగునూరు



అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేయడం జరుగుతుందని, రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని ప్రజలు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి దేవకీదేవి తెలిపారు. మంగళవారం నంగునూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు కొత్త రేషన్ కార్డుల కోసం 996 దరఖాస్తులను స్వీకరించామని, పాత రేషన్ కార్డులో మెంబర్ యాడింగ్ కోసం 2078 మంది దరఖాస్తులు చేసుకోవడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం 3577 దరఖాస్తులు చేసుకోగా అందులో 2712 మంది లబ్ధిదారులు ఇంటి స్థలం కలిగి ఉన్నారని, 865 మందికి స్థలం లేనట్లుగా గుర్తించడం జరిగిందని పేర్కొన్నారు. గ్రామాల్లో జరిగే గ్రామ సభల్లో వారి పేర్లను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లీస్ట్ లో అర్హత ఉండి పేర్లు రాకపోతే గ్రామ సభల్లో తెలుపాలని, అనర్హత కలిగిన వారీ పేర్లు ఏమైనా ఉంటే కూడా గ్రామ సభల్లో తెలియజేసి అధికారులకు సహకరించాలని డీపీఓ, కోరారు.

గర్భకోశ వ్యాధులకు ఉచిత చికిత్సా శిబిరం

నవతెలంగాణ-కొమురవెల్లి



పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ వారి ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సాంకేతిక సహకారంతో ఉచిత గర్భకోశావ్యాధుల చికిత్స శిబిరము మంగళవారం మండలంలోని తపాస్పల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ శిబిరంలో 60 పశువులకు స్థానిక డాక్టర్ కాముని నితిన్ గర్భకోశ వ్యాధుల నిర్ధారణ చేసి మందులు ఇవ్వడంతో పాటు 50 దూడలకు నట్టల నివారణ మందుల పంపిణీ చేశారు. పాడి రైతులను ఉద్దేశించి డాక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో గోపాలమిత్ర సేవలను వినియోగించుకోవాలని, అదేవిధంగా ఎదకురాని, చూడి నిలవని పాడి పశువులను ఈ శిబిరాలలో వైద్య పరీక్షలు చేయించుకొని తిరిగి చూడి నిలిచే విధంగా చూసుకోవాలని రైతులకు సూచించారు. ఈ శిబిరానికి జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ సూపర్ వైజర్ ఏ జైపాల్ రెడ్డి, జేవివో పాషా, గోపాల మిత్రులు కే వెంకట్ రెడ్డి, సిహెచ్ సాయిలు, కే రాములు, డి కనక మురళి, స్థానిక విజయ డైరీ పాలకేంద్రం అధ్యక్షులు సిద్ధులు, డైరెక్టర్లు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు

బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది

- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ ఉపేందర్ రెడ్డి

నవతెలంగాణ-జగదేవపూర్



మండలం కేంద్రంలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ గజ్వేల్ మార్కెట్ కమిటి మాజీ వైస్ చైర్మెన్ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచాక స్థానిక సంస్థలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికలు ఉన్న సందర్భంగా, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో విఫలమై వచ్చే ఎన్నికల్లో ఓడిపోతే ప్రజలలో చులకన అయిపోతామని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం జనవరి 26 తేదీతో ప్రజలను మోసం చేయడానికి సిద్ధమైందని తెలిపారు. ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం అప్లికేషన్ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని, ఇచ్చేవరకు పోరాటతామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు ప్రజల పక్షాన పొరడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ ఎక్బల్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు నాగరాజు, పిర్లపల్లి మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి,మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంపిటీషన్లో నిలవాలంటే కమ్యూనికేషన్ స్కిల్స్ అవసరం

-ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

నవతెలంగాణ-సిద్దిపేట

నేటి కాంపిటీషన్ రంగంలో నిలవాలంటే ఇంగ్లీష్ కమ్యూని కేషన్ స్కిల్స్ అవసరమని ఎమ్మెల్సీ కూర రగోత్తం రెడ్డి విద్యార్థులకు సూచించారు. మంగళవారం సిద్దిపేటలోని టీటీసీ భవన్లో ఎల్టా (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) సిద్దిపేట, ఎస్సీఈఆర్టీ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో పంజా రాజ మల్లు అధ్యక్షతన ఇంగ్లీష్ లాంగ్వేజ్ టెస్ట్, ఉపన్యాసము, ఇంగ్లీష్ ఒలంపియాడ్ జిల్లాస్థాయి పోటీలు నిర్వహించారు. జిల్లాలోని ప్రతి మండలం నుంచి నలుగురు విద్యార్థులు చొప్పున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల యొక్క ప్రతిభను వెలికి తీసినట్లు అవుతుందన్నారు. జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల్లో వినడం, మాట్లాడడం, చదవడం రాయడం మొదలైన అంశాలు ప్రాథమికంగా ఆంగ్లం మాట్లాడడానికి దోహదపడతాయని అన్నారు. అనంతరం విజేతలకు సర్టిఫికెట్లను అందించారు. ఈ కార్యక్రమంలో డిసిఇబి సెక్రటరీ షౌకత్ అలీ, జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ యూసఫ్, మీడియా ఇన్చార్జ్, కోఆరి నేటర్ ఆస లక్ష్మణ్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ జె.విష్ణువర్ధన్, పాల్గొన్నారు.



ముస్తాబైన స్వయంభూ శంభు దేవాలయం

- ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-కొండపాక





కోరిన భక్తుల కోరికలు తీర్చే కొండపాక మండలం దుద్దెడ లోని స్వయంభు శంభుదేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 24 నుంచి 26 వ తేదీ వరకు వైభవంగా జరుగుతాయి. ప్రతి ఏటా ఈ ఉత్సవాలు పుష్య బహుళ దశమి నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తారు. ఉత్సవాల సందర్భంగా దేవాలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దేవాలయాన్ని రంగు రంగు దీపాలతో అలంకరించారు. పందిళ్ళు వేశారు. మూడో రోజు నాడు జరిగే శివపార్వతులకళ్యాణం అట్టహాసంగా జరుగుతుంది. ఈ నెల 24 శుక్రవారం రోజున విఘ్నేశ్వర పూజతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయని స్వయంభూ శంభు లింగేశ్వర సేవాసమితి ట్రస్ట్ సభ్యులు తెలిపారు. శనివారం స్వామివారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్ర వారాభిషేకము, శంభు దేవునికిఅన్నాభిషేకం, లక్ష్మీ గణపతి హెూమము నవగ్రహ రుద్ర మన్య పాశుపత హవనం, సుదర్శన హెూమము, చండీ హెూమం జరుగుతాయన్నారు. ఆదివారం ఉదయం స్వామివారి ఎదుర్కోలు, అనంతరం అభిజిత్ లగ్న పుష్కరాంశ సుముహూర్తాన శివ పార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు. అనంతరం అన్నదాన వితరణ, రాత్రి స్వామివారి రథోత్సవం, ఊరేగింపు, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

ఆలయ చరిత్ర

కొండపాక మండలం దుద్దెడ లోని రాజీవ్ రహదారి పక్కన గల స్వయంభు దేవాలయం ఒకటి అని చెప్పవచ్చు. పదవ శతాబ్దమునకు పూర్వం స్వయంగా వెలసిన స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి దేవాలయం విశిష్టతల కు నిలయం. భక్తుల పాలిటి కల్పవృక్షమై కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారమై భక్త జనావళి నీరాజనాలు అందుకుంటూ మహిమాన్విత సిద్ధ క్షేత్రంగా విరాజిల్లుతున్నది. ప్రధాన దేవుడు జలలింగముగా, అమ్మవారు శివ శక్తి స్వరూపిణిగా వెలిసి విరాజిల్లుచున్నది. ఈ దేవాలయము పానగల్లు రాజైన మాధవరెడ్డి దేవాలయాన్ని నిర్మించినట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. దేవాలయ ఆవరణలో గల శిలాశాసనం ఆలయ చరిత్రను తెలుపుతుంది. ఈ ప్రాచీన ఆలయానికి ప్రాకారాలు నిర్మించి స్వామి సేవకు అవసరమగు నీటి కొరకు కోనేరు నిర్మించారు. ఉత్తరద్వారం ఐదు అడుగుల ఎత్తు కాశి కి వెళ్లే మార్గం అని, రెండో ద్వారం వేములవాడకు, దక్షిణ ద్వారము కొమురవెల్లి మల్లికార్జున స్వామి వద్దకు వెళ్లే మార్గమని దక్షిణ నైరుతి మార్గము రాముని గుట్టకు వెళ్లే మార్గమని, పశ్చిమ ద్వారం ప్రధాన దేవాలయమునకు, ఉత్తర ఈశాన్యం సొరంగము అప్పలాయ ఆంజనేయ స్వామి ఆలయమునకు మార్గములు కలవు.

మందకృష్ణపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు



నవతెలంగాణ- మిరుదొడ్డి

ఎమ్మార్పీఎస్, ఎంఎస్సీ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఎమ్మార్పీఎస్ మిరుదొడ్డి మండలాధ్యక్షులు జి.శాంతి కుమార్ హెచ్చరించారు. మంగవారం మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు పసుల రామూర్తిపై చట్టరీత్యా చర్య తీసుకోవాలని మిరిదొడ్డి పోలీస్ స్టేషన్ ఎమ్మార్పీఎస్ నాయకులు జి.పోచయ్యతో కలసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొట్టి చంపుతానని బెదిరింపులకు పాల్పడుతూ ప్రకటనలు చేసిన మాలమహానాడు జాతీయ అధ్యక్షులు రామూర్తి పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కేసీఆర్ గజ్వేల్‌కు ఒరగబెట్టిందేమీ లేదు

నవతెలంగాణ-గజ్వేల్



గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ గజ్వేల్ ఒరగబెట్టిందేమీ లేదని, గజ్వేల్ ప్రజలు ప్రతాప్ రెడ్డిని ఛీకొట్టినప్పటికీ అతనిలో మార్పు రాలేదని, స్వయం ప్రకటిత నేతగా ప్రతిరోజు గజ్వేల్ బీఆర్ఎస్ ఇన్చార్జినని చెప్పుకొంటూ కాంగ్రెస్ పార్టీని విమర్శించడంలో అర్థం లేదని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ సర్దార్ ఖాన్ విమర్శించారు. మంగళవారం గజ్వేల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యంగా గజ్వేల్ ప్రజలు కేసీఆర్ కు నమ్మి ఓటేస్తే పత్తా లేకుండా పోయినట్లు ఎద్దేవా చేశారు. ఎలాంటి అర్హత లేని ప్రతాప్ రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో కూర్చొని రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేక కాంగ్రెస్ ను విమర్శించడం నిత్య కృత్యమైందని ఆరోపించారు. కేవలం కమిషన్ల కోసమే భవనాలు రోడ్లు నిర్మించి పేదల సంక్షేమాన్ని పక్కన పెట్టినట్లు చెప్పారు. గజ్వేల్‌ను అన్ని రకాల దోచుకున్న ఈ నేతలు స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే విమర్శలు చేస్తున్నట్లు స్పష్టం చేశారు.

కాంపోస్టు ఎరువులతో అధిక లాభాలు..



నవతెలంగాణ-మద్దూరు

కాంపోస్టు ఎరువుల తో రైతులు అధిక లాభాలు పొందవచ్చని పంచాయతీ కార్యదర్శి మాధవ్ జాదవ్ అన్నారు. మండలంలోని రేబర్తి గ్రామానికి చెందిన గంధం మల్లారెడ్డి,కి రూ.4 వేల విలువ చేసే కాంపోస్ట్ ఎరువును విక్రయించి గ్రామపంచాయతీకి ఆదాయం సమకూర్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో దొరికిన తడి చెత్తను వారాంతపు సంత కూరగాయలు బీడీ ఆకులతో కాంపోస్టు షెడ్డులో ఎరువులను తయారు చేసి రైతులకు విక్రయిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాంపోస్టు ఎరువులతో వచ్చిన ఆదాయాన్ని గ్రామ అభివృద్ధికి కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు.

జిల్లా వ్యాప్తంగా ప్రారంభమైన గ్రామసభలు









నవతెలంగాణ-కోహెడ

మండల కేంద్రంతో పాటు మండలంలోని తీగలకుంటపల్లి, తంగళ్ళపల్లి, విజయనగర్‌కాలనీ, బస్వాపూర్, ఆరెపల్లి, వరికోలు, నారాయణపూర్ గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలను ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా జాబితాను ప్రజలకు చదివి వినిపించారు. దీంతో పలు గ్రామాలలో ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ఏ ప్రాతిపదికన అర్హులుగా కేటాయించారంటూ అధికారులతో వాగ్వాదనికి దిగారు. పేరురానివారు మరల ధరఖాస్తు చేసుకోవాలని, అసహనానికి గురికావద్దని అధికారులు బుజ్జగించడంతో మరల ధరఖాస్తులు చేసుకున్నారు. ఐనప్పటికి ఎవరికి వస్తుందోనని పెదవివిరచుకొని వెనుదిరిగారు. ఈ కార్యక్రమాలలో ప్రత్యేక అధికారులు, కార్యదర్శులు, ఏఈవోలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ములుగు

మండల కేంద్రమైన ములుగుతో పాటు బండ మైలారం , చిన్న తిమ్మాపూర్, శ్రీరాంపూర్ గ్రామాలలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభ సమావేశాలకు ఒక్కో గ్రామానికి ఒక్కో ప్రత్యేక అధికారి ప్రజా ప్రతినిధులు పాల్గొని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పథకాల గురించి తహసీల్దార్ ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీవో శర్మ ఏఈఓ ప్రగతి లు మాట్లాడుతూ రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇల్లు లాంటి పథకాలు నిజమైన పేద ప్రజలకు ఒక వరం లాంటిది అని అన్నారు. మంగళవారం గ్రామ సభలు నిర్వహించిన గ్రామాలలో మండల ప్రత్యేక అధికారులు, గ్రామాల ప్రత్యేక అధికారులు, ములుగు తహసీల్దార్ ప్రవీణ్ రెడ్డి, ఎంపీడీవో శర్మ , ఏఓ ప్రగతి, డిప్యూటీ తహసీల్దార్ , ఏఈఓలు ,పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ హరికిషన్, వ్యవసాయ అధికారి మల్లేశం ,ఎంపీడీవో గణేష్ రెడ్డి, మండల విద్యాధికారి ప్రవీణ్ బాబులు అన్నారు. మండలంలోని లింగుపల్లి, అందే, మిరుదొడ్డి గ్రామాల్లో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ కార్డు, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, ఆత్మీయ భరోసా పథకాలపై గ్రామసభ నిర్వహించి లబ్ధిదారుల పేర్లను గ్రామ సభలో వెల్లడించారు మాత్రమే ఈ యొక్క పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ కొండల్ రెడ్డి టెక్నికల్ అసిస్టెంట్ యాదవ రెడ్డి , పంచాయతీ కార్యదర్శి రవీందర్ , సిసి వైకుంఠం మహేష్, అంగన్వాడి ఆశా తోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గ్రామసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మున్సిపల్ చైర్మెన్ రాజమౌళి, కమిషనర్ గోల్కొండ నరసయ్య, వైస్ చైర్మెన్ జకీర్‌తోపాటు కౌన్సిల్ సభ్యులు బాలమణి, శ్యామల మల్లేష్ యాదవ్, చందు,తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలో భాగంగా 1093 దరఖాస్తులను స్వీకరించి వాటి వివరాలను పరిశీలన చేశామని ఆయన చెప్పారు. పట్టణ ప్రజలు కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇల్లు కొరకు దరఖాస్తులను సదా అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు. ఈ గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు



- **టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి గిరి కొండల్ రెడ్డి**

నవతెలంగాణ-మద్దూరు

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి మద్దూరు మాజీ జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు చెట్కూరి కమలాకర్ యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ నారాజు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షుడు బందరం సాగర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు వెంకటేష్ యాదవ్, పోతాని చక్రపాణి, గొట్టం సాంబ రెడ్డి, నాగులపల్లి భాను, సచిన్ యాదవ్ ,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని ఉల్లాంఘించి నీతులు మాట్లాడుతావా..?



- **ముత్యంరెడ్డికి మచ్చ తెస్తున్నావ్**

నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రోటోకాల్ లేకున్నా కొబ్బరి కాయలు కొడుతూ కాంగ్రెస్ నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి నీతులు మాట్లాడటం సిగ్గు చేటు అని బీఆర్ఎస్ అక్బర్ పేట-భూంపల్లి మండల అధ్యక్షుడు జీడిపల్లి రవి అన్నారు. మంగళవారం అక్బర్ పేట-భూంపల్లి మండల కేంద్రంలో విలేకరు సమావేశంలో వారు మాట్లాడుతూ దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేతిలో డిపాజిట్ కోల్పోయిన నువ్వు ఆయనను విమర్శించే నైతికత హక్కు లేదన్నారు. నోరు తెరిస్తే నీ తండ్రి చెరుకు ముత్యం రెడ్డి పేరు చెపుతున్నావ్, మచ్చలేని ముత్యం రెడ్డికి ప్రోటోకాల్ ఉల్లంఘించి మాయని మచ్చ తెస్తున్నా వ్, తెలంగాణ ఉద్యమం కోసం పోరా టం చేసిన బీ ఆర్ ఎస్ కార్యకర్తలను రౌడీలు, గుండాలు అంటావా, ఖబార్దార్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి సిగ్గులేకుండా ప్రోటోకాల్ ఉల్లంఘించి మాట్లాడుతున్నా వ్ అని అన్నారు. రెండు సార్లు ఎంపీగా, నేడు ఎమ్మెల్యేగా ఘన విజయం సాధిం చిన కొత్త ప్రభాకర్ రెడ్డిని విమర్శిస్తే సహించేది లేదు. నువ్వు ప్రోటోకాల్ ఉల్లంఘిస్తే బరా బరి అడ్డుకుంటాం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ బుచ్చయ్య శ్రీనివాస్ గౌడ్, వెంకటరెడ్డి మల్లారె డ్డి పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరం



- **బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంజా స్వామి**

నవతెలంగాణ-దౌల్తాబాద్ : నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి పథకం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పంజా స్వామి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాజులపల్లి గ్రామానికి చెందిన మంతూరి నర్సింలు రూ. 60 వేల చెక్కును అందజేయడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఎవరైనా సరే అనారోగ్యానికి గురైనప్పుడు సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకొని లబ్ధి పొందాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాశం యేసు, పంజా సంతోష్, దాసరి బాలయ్య, మద్ది శ్రీను, కొలుగూరి బాపురెడ్డి, పాల్గొన్నారు.

అక్రమంగా నిలువ ఉంచిన రేషన్ బియ్యం స్వాధీనం

నవతెలంగాణ- రాయపోల్

మండలంలోని బేగంపేట గ్రామంలో ఒక ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన రేషన్ బియ్యం నమ్మదగిన సమాచారం మేరకు సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు మంగళవారం స్వాదీ.నం చేసుకున్నారు. విషయం తెలుసు కున్న పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ రాజిరెడ్డి సంఘటన స్థలాని కి వెళ్లి రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని బేగంపేట పోలీసులకు ఫిర్యా దు చేయగా కేసు నమోదు చేసినట్లు బేగంపేట ఎస్సై మహిపాల్ రెడ్డి తెలిపా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన పబ్బ శ్రీనివా స్ తన ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 9.10 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వెంటనే అట్టి బియ్యమును దౌల్తాబాద్ పౌరసరఫరాల గోదాంకు తరలించడం జరిగిందన్నారు. ప్రభుత్వం రేషన్ బియ్యం కొనుగోలు చేసిన, ఇతరులు అమ్మిన, అక్రమంగా రవాణా చేసిన, వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ,టాస్క్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.



మల్లన్న ఆలయ బుకింగ్ ఆదాయం రూ.61 లక్షలు

-ఈ యేడు తగ్గిన బుకింగ్ ఆదాయం

నవతెలంగాణ-కొమురవెల్లి



కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ బుకింగ్ ఆదాయం రూ.61,81,228 సమ కూరినట్లు ఆలయ వర్గాలు మంగళవారం వెల్లడించాయి. మొదటి వారం సందర్భంగా బోనాలు, పట్నాలు, ప్రసాదాల విక్రయం, వీఐపీ,వీవీఐపీ దర్శనాలు, కళ్యాణం, అర్చన, అభిషేకం, ద్వారా 18 వ తేదీన రూ.13,88,645. 19 వ తేదీన రూ.35,03,613. 20 వ తేదీన రూ.12,88,970 ఆదాయం సమకూరింది. గత సంవత్సరం కన్నా రూ.8,41,079 ఆలయ ఆదాయం తగ్గింది.

ఉర్సు ఉత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే



నవతెలంగాణ-మద్దూరు

మద్దూరు మండల కేంద్రంలో సోమవారం రాత్రి జరిగిన హజ్రత్ దావూద్ షా 139వ ఉర్సు ఉత్సవాలకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దావూద్ షా దర్గా వద్ద ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు చేసి సాధారణ సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మతసామరస్యానికి మద్దూరు ప్రాంతం ప్రతికగా నిలుస్తుందని మతాల మధ్య విభేదాలు లేకుండా ప్రజలంతా కలిసిమెలిసి అన్ని పండుగలను జరుపుకొంటారని ఆయన తెలిపారు. ఉర్సు ఉత్సవాలలో తనను భాగస్వామిని చేసిన ముస్లిం మత పెద్దలకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మద్దూరు మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, మసీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి షకిల్, ఉర్సు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఇంతియాజ్, మైనార్టీ నాయకులు షరీఫ్ ఫుల్ హసన్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం వీరన్నపేట గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్‌లో మంగళవారం స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విధ్యాభోధన చేశారు. డీఈఓ గా బింగి అజయ్ కుమార్, ప్రధానోపాధ్యాయురాలుగా ఏ.వర్శిత వ్యవహరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎల్లమ్మ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందించాలి

-లేబర్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-మెదక్

ప్రభుత్వం అందించే పథకాలను లబ్ధిదారులకు అందించకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని అధ్యక్షులు కొండా లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రమాదాల బారిన పడిన వారిని పట్టించుకోవడంలేదని, లేబర్ అధికారి పై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కొండా లక్ష్మణ్ నాగయ్య పద్మ నబ్జీ, తదితరులు పాల్గొన్నారు.

వార్డు సభలను సద్వినియోగం చేసుకోండి

- **మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్**

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26 నుంచి నాలుగు ప్రభుత్వ పథకాలు అమలు చేస్తుందని మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. మంగళవారం ప్రజ్ఞాపూర్ 3 వార్డులో వార్డు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్నేళ్ల తర్వాత రేషన్ కార్డుల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో దళారి వ్యవస్థకు అవకాశం లేదన్నారు. మరల దరఖాస్తుల స్వీకరణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలోని లబ్దిదారులు సద్వినియోగపరుచుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వ పథకాలకు సంబంధించి దళారి వ్యవస్థ ఉండబోదని తెలిపారు. పేర్లు నమోదు కానీ వారు అధికారులు వార్డుకు వచ్చినప్పుడు వారికి సంబంధించిన పత్రాలను లబ్ధిదారులు అందించి మరల నమోదు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గుండు లక్ష్మణ్ , పొద్దుటూరి వేణు, నాగరాజు, రఫిక్ , పాల్గొన్నారు.

లక్ష్యాన్ని ఎంచుకొని విద్యాభ్యాసన చేయాలి

-లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ అడిషనల్ సెక్రటరీ పరమేశ్వర చారి

నవతెలంగాణ-దౌల్తాబాద్

విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి లక్ష్యాన్ని ఎంచుకొని విద్యాభ్యాసం కొనసాగించాలని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ అడిషనల్ సెక్రటరీ పరమేశ్వర చారి అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లయన్స్ క్లబ్ గజ్వేల్ స్నేహ వారి సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ మెటీరియల్, కెరియర్ గైడెన్స్ పుస్తకాలు, నోట్ బుక్స్, లయన్స్ క్లబ్ క్యాలెండర్లు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఉన్న పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సహకారం అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు జీవిత లక్ష్యాన్ని చేరుకోవడానికి ఇంటర్మీడియట్ అనేది ఒక కీలక దశ అని అన్నారు. అనంతరం కళాశాల ప్రధానోపాధ్యాయులు మధు శ్రీ వాత్సవ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులకు విద్యాపరంగా ప్రోత్సాహపరుస్తున్న లయన్స్ క్లబ్ గజ్వేల్ స్నేహ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో లయన్స్ క్లబ్ గజ్వేల్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, నేతి శ్రీనివాస్, చార్టెడ్ అకౌంటెంట్ అమర్ నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అమలుకే గ్రామ సభలు

నవతెలంగాణ-రాయపోల్



రాష్ట్ర ప్రభుత్వ పథకాలను అర్హత కలిగిన లబ్ధిదారులను ఎంపిక చేయడానికి గ్రామాలలో గ్రామసభలు సర్వేలు చేయడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి బాబు నాయక్, ఎంపీడీవోలు బాలయ్య, వెంకట లక్ష్మమ్మ, తహసీల్దారులు దివ్య చంద్రశేఖర రావు, వ్యవసాయ అధికారులు నరేష్, సాయికిరణ్, ఎంపీవో శ్రీనివాస్ అన్నారు. మంగళవారం దౌల్తాబాద్ రాయపోల్ మండలాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో అధికారులు మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఎవరి మాటలు నమ్మి పైరవీకారులకు డబ్బులు ఇవ్వవద్దని కోరారు. అర్హతను బట్టి ప్రభుత్వ పథకాలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ దౌల్తాబాద్ మండలాల ఆర్ఐ లు భాను ప్రకాష్, పద్మాకర్, పంచాయతీరాజ్ ఏఈఈ రామ్ కుమార్, ఏ ఈ ఓ ల ,పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై గ్రామ సభలు



నవతెలంగాణ-మర్కుక్

రైతుభరోసా,ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు సంబంధించి తెలంగాణ వ్యాప్తంగా గ్రామసభలు నిర్వహిస్తున్నారు. మంగళవారం మండల పరిధిలోని అంగడికిష్టాపూర్, గణేష్ పల్లి ,ఇప్పగూడెం ,వరదరాజుపూర్ ,కాశిరెడ్డిపల్లి, గ్రామాలలో గ్రామ సభలు ప్రత్యేక అధికారుల అధ్యక్షతన నిర్వహించారు.జాబితాల్లో పేర్లు ఉన్న వారు ఆనందం వ్యక్తం చేస్తుంటే...పేర్లు రాని వాళ్లు అధికారులపై ఫైర్ అవుతున్నారు. అర్హులను పక్కన పెడుతున్నారని ఆరోపిస్తున్నారు. అర్హులందరికీ పథకాలు వస్తాయని, పేర్లు రానివాళ్లు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మర్కుక్ తహసీల్దారు ఆరిఫా, ఎంపీడీవో ఆశోక్, డిప్యూటీ తహసీల్దారు భాగ్యరేఖ, కాంగ్రెస్ మర్కుక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, ఉపాధ్యాక్షులు ర్యాకం యాదగిరి, దితరులున్నారు.

ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే గ్రామ సభలు

నవతెలంగాణ-గజ్వేల్



రైతు రుణమాఫీ, కొత్త పింఛన్లు ప్రజలు అడుగుతారని వారిని తప్పుదోవ పట్టించేందుకు ప్రభుత్వం గ్రామ సభల పేరిట గ్రామాలకు వస్తుందని బీజేపీ గజ్వేల్ పట్టణ కార్యదర్శి కొత్త రాజశేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామసభల ద్వారా ప్రజలకు ఉపయోగమేమీ లేదని ఆయన అన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం ప్రకటించిన జాబితాలో పేర్లు లేవని అన్నారు. ప్రజా పాలనలో దరఖాస్తు పెట్టుకున్న వారి పేర్లు ఎందుకు రాలేదని ఇప్పుడు తిరిగి ఎందుకు తీసుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. ఇది కాలయాపన కోసమే కాంగ్రెస్ ఆడుతున్న నాటకం అని ఆయన అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో 20 వార్డులో ప్రజాపాలలో భాగంగా తీసుకున్న దరఖాస్తులను అధికారులు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారెంటీలను ముందుగా అమలు చేయాలని డిమాండ్ చేశారు.